KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :65 | సోమవారం , 03 ఫిబ్రవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

# లెక్క తేలింది

## బీసీ జనాభా 46.25 శాతం

కేబినెట్ సబ్ కమిటీకి కులగణన నివేదికను ప్లానింగ్ కమిషన్ అధికారులు ఇచ్చారు. తెలంగాణలో 50 రోజుల పాటు కులగణన సర్వే జరిగింది. 1,03,889 మంది అధికారులతో ప్రభుత్వం కులగణన సర్వే చేయించింది. 96.9 శాతం కుటుంబాలను అధికారులు సర్వే చేశారు. 3.1 శాతం మంది సర్వేలో పాల్గొనలేదని కమిషన్ స్పష్టం చేసింది. 3.54 కోట్ల మందిని సర్వే చేసినట్లు అధికారులు వెల్లడించారు. తెలంగాణలో 46.25 శాతం బీసీ జనాభా ఉన్నట్లు కమిటీ నివేదికలో ప్రకటించింది. తెలంగాణ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సబ్ కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా మంత్రి కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని తెలిపారు.


2లో

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆశయం మేరకు సామాజిక, కులగణన సర్వే చేశామని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీకి కులగణన సర్వే నివేదిక అందిందని చెప్పారు. తెలంగాణలో 96.9 శాతం కులగణన సర్వే జరిగిందని చెప్పుకొచ్చారు. 3.1 శాతం మంది సర్వేలో పాల్గొనలేదన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి సర్వే జరగలేదని అన్నారు.

# ఎమ్మెల్యేల రమస్య భేటి...

## ఢిల్లీ వెళ్లనున్న సిఎం రేవంత్ రెడ్డి



ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ తో పాటు దేశాన్ని సుధీర్ఘ కాలం పాలించిన పార్టీగా కాంగ్రెస్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మూడు రాష్ట్రాల్లోనే డైరెక్ట్ అధికారంలో ఉంది. అందులో తెలంగాణ ఒకటి. మరోవైపు తమిళనాడు, జార?ండ్, జమ్మూ కశ్మీర్ వంటి రాష్ట్రాల్లో భాగస్వామ్య పక్షంగా ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీలో ఓ నానుడి ఉంది. దాన్ని ఓడించడానికి ప్రతిపక్షాలు అవసరం లేదు. వాళ్ల పార్టీని ఆ పార్టీలోని మరో గ్రూపు ఓడిస్తుందనేది రాజకీయాల్లో తరుచు చెప్పే మాట. రాజశేఖర్ రెడ్డి సమయంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ ఇలాంటి గ్రూపు రాజకీయాలు లేకుండా సాగిపోయింది. అపుడు కూడా పి.జనార్ధన్ రెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి వంటి వాళ్లు కాంగ్రెస్ పార్టీలో వైయస్ వ్యతిరేక వర్గం ముద్ర పడ్డారు. తాజాగా 2023లో రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాకా.. గ్రూపు రాజకీయాలు కొనసాగకుండా చేశారు. కానీ తీరా ఇపుడు మరోసారి కాంగ్రెస్ పార్టీ గ్రూపు రాజకీయాలు బట్ట బయలయ్యాయి.

### 'కాంగ్రెస్ ఎమ్మెల్యేల భేటీ నిజమే' - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు రహస్యంగా భేటీ అయినట్లు ప్రచారం జరుగుతోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే.. హైదరాబాద్ శివారులోని ఓ ఫాంహౌస్‌లో ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేసినట్లు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం వార్తలు వస్తున్నాయి. ఓ మంత్రి వ్యవహార శైలిపై వీరు గుర్రుగా ఉన్నారని.. పనుల కోసం కలిసి ఒత్తిడి చేద్దామని భేటీలో చర్చించినట్లు గత రెండు, మూడ్రోజులుగా ప్రచారం జరుగుతోంది.

2లో

# సర్పంచ్ ఎన్నికలు

## - 15లోపే షెడ్యూల్

### : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



ఈ నెల 15లోపే పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన "ఎన్నికలు రాబోతున్నాయి. జాగ్రత్తగా ఉండాలి" అంటూ కార్యకర్తలకు సూచించారు. వైరా మండలంలో కార్యకర్తలతో పొంగులేటి మాట్లాడారు. అర్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తున్నామని తెలిపారు.

2లో

# కవితతో బీసీ సంఘాల భేటీ

## కుల గణన సర్వే నివేదికపై చర్చ


2లో

# 4న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

తెలంగాణ అసెంబ్లీ ఈ నెల 4వ తేదీ ప్రత్యేకంగా జరుగనుంది. ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశం ప్రారంభం కానుంది. 11 గంటలకు కుల గణన సర్వేను సభలో ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. అయితే తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి రేవంత్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే దీని కంటే ముందే బీసీ కులగణనపై ఓ నిర్ణయానికి రావాలని ప్రభుత్వం భావించింది. ఇందులో భాగంగానే కులగణన చేపట్టింది. అసెంబ్లీ సమావేశాల్లో బీసీ కులగణనపై చర్చించనుంది. దీని కోసం ఈ నెల 4వ తేదీన అసెంబ్లీ సమావేశం నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధమైంది.


2లో

# సీఎం రేవంత్ రెడ్డికి యాంటీ సోషల్ పర్సనాలిటీ డిసార్డర్

### : ఆర్ఎస్ ప్రవీణ్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ మానసిక స్థితి మీద నాకు సీరియస్ డౌట్స్ ఉన్నాయి.. నాకే కాదు, యావత్తు తెలంగాణకు అనుమానాలు ఉన్నాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

2లో

## నేటిమాట

పొగడ్తలు, ప్రశంసలు మనిషి జీవితంలో రాబోయే విజయానికి అడ్డుపడే ప్రతిబంధకాలు.



-ఫ్రాంక్లిన్

## కిషన్ రెడ్డి.. బండి

# మంత్రి పదవులకు రాజీనామా చేయండి

### : టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్


2లో

బడ్జెట్ కేటాయింపుల విషయంలోకేంద్రం.. తెలంగాణ పట్ల చిన్న చూపు చూసినందున .. తెలంగాణకు చెందిన కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి.. బండి సంజయ్ రాజీనామా చేయాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. దేశాభివృద్ధి అంటే ఎన్నికలు జరిగే రాష్ట్రాలకే నిధులు కేటాయిచడమేనా అని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి.. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క కలిసి ఢిల్లీకి వెళ్లి.. ప్రధానిని.. కేంద్రమంత్రులను కలిసినా పట్టించుకోలేదని టీపీసీసీ చీఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ నేతలు కేసీఆర్.. కేటీఆర్ లు బడ్జెట్ విషయంలో తెలంగాణకు జరిగిన అన్యాయంపై పోరాడేందుకు మాతో కలిసి కేంద్రంపై దండయాత్ర చేయాలన్నారు.

## భేషజాలకు పోకుండా

# హైడ్రా దుకాణం బంద్ చేయండి

### : హరీశ్‌రావు

చిన్న చిన్న బిల్డర్లను రోడ్డున పడేస్తూ, వారి ఆత్మహత్యలకు కారణమవుతున్న హైడ్రాపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా భేషజాలకు పోకుండా హైడ్రా దుకాణం బంద్ చేయాలని హరీశ్‌రావు హెచ్చరించారు. బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మాణ రంగానికి మన హైదరాబాద్, తెలంగాణ స్వర్గధామంగా ఉండే. అద్భుతంగా పదేండ్లు వృద్ధిలో నడిచింది రియల్ ఎస్టేట్ రంగం. లక్షలాది మంది బతికారు. కానీ కాంగ్రెస్ పాలనలో అనాలోచిత నిర్ణయాల వల్ల.. రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది.


2లో

# విశ్వవిజేత భారత్

## అదరగొట్టిన తెలంగాణ అమ్మాయి త్రిష



అండర్ 19 మహిళల ప్రపంచకప్‌ను భారత్ వరుసగా రెండోసారి కైవసం చేసుకుంది. ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. అదిరే ఆటతో విశ్వవిజేతగా నిలిచింది. భారత అమ్మాయిలు అదరగొట్టేశారు. అండర్ 19 టీ20 మహిళల ప్రపంచకప్ టైటిల్ వరుసగా రెండోసారి టీమిండియా కైవసం అయింది. 2023లో ఈ టోర్నీ తొలి ఎడిషన్‌లో టైటిల్ దక్కించుకున్న భారత్.. ఇప్పుడు మరోసారి విశ్వవిజేతగా నిలిచింది. మలేషియాలోని కౌలాలంపూర్ వేదికగా నేడు (ఫిబ్రవరి 2) జరిగిన అండర్ 19 మహిళల టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత అమ్మాయిల జట్టు 9 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై సునాయాస విజయం సాధించింది. 52 బంతులు మిగిలి ఉండగానే ఘనంగా గెలిచింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష ఆల్‌రౌండ్ షోతో మరోసారి అదరగొట్టారు.

2లో

# అమానవీయ ఘటన

## గూడులేక అంబులెన్స్‌లోనే మృతదేహం

వారిది రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద చేనేత కుటుంబం. సొంత ఇల్లు కూడా లేదు. అద్దె ఇంట్లోనే కాలం వెల్లదీస్తున్నారు. ఇంటి పెద్ద అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతదేహాన్ని అద్దె ఇంట్లోకి తీసుకెళ్లలేని పరిస్థితి. సొంత గూడు లేకపోవటంతో.. రాత్రంతా అంబులెన్స్‌లోనే మృతదేహాన్ని ఉంచారు. కుటుంబ సభ్యులు కూడా అంబులెన్స్‌లోనే తెల్లవారే వరకు గడిపారు. ఆ తర్వాత మృతదేహాన్ని నడి వీధిలోనే ఉంచి అంత్యక్రియలకు ఏర్పాటు చేశారు. ఈ హృదయవిదారకర ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటు చేసుకుంది.


2లో

## బిల్డర్ వేణుగోపాల్ రెడ్డిది

# ప్రభుత్వం హత్యే

### : హరీశ్‌రావు


2లో

కాంగ్రెస్ పార్టీ అసమర్ధ పాలనతో ఆత్మహత్య చేసుకున్న బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య కాంగ్రెస్ ప్రభుత్వం హత్య అని పేర్కొన్నారు. ఆ కుటుంబాన్ని చూస్తుంటే కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయి. ఆయన భార్య చెబుతుంది ఏ బ్యాంక్‌కు వెళ్లినా నువ్వు బిల్డర్ అప్పు ఇవ్వమని చెప్పారట. ఒకప్పుడు బిల్డర్ వెనుకాల పడి అప్పులు ఇచ్చే బ్యాంకులు.. 14 నెలల కాంగ్రెస్ పాలన పుణ్యమా అని బిల్డర్ అంటే అప్పు పుట్టని పరిస్థితి వచ్చింది.

# లెక్క తేలింది

## బీసీ జనాభా 46.25 శాతం

మొదటి పేజీ తరువాయి

బీసీ జనాభా లెక్కించాలనేది రాహుల్ ఆశయమని చెప్పారు. 1,03,889 మంది ఎన్యుమరేటర్లతో కులగణన సర్వే జరిగిందని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 3.54 కోట్ల మందిని సర్వే చేశారని చెప్పారు.

4వ తేదీ రోజు 10 గంటలకు కేబినెట్ సమావేశం జరుగుతుందని అన్నారు. ఫిబ్రవరి 4న కేబినెట్ ముందుకు కులగణన సర్వే నివేదిక తీసుకువస్తామని తెలిపారు. అసలైన పేదలను గుర్తించేందుకే కులగణన చేపట్టామని వివరించారు. బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే కులగణన జరిగిందని తెలిపారు. కులగణన సర్వే నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెడతామని అన్నారు. అసెంబ్లీ తీర్మానమైన తర్వాత.. బలహీన వర్గాల స్థితిగతుల మెరుగు కోసం చర్యలు తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

సామాజిక న్యాయం కోసమే కులగణన సర్వే చేపట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తాజాగా ఆయన మీడియాతో సర్వే వివరాలను వెల్లడించారు. బీసీ జనాభా లెక్కించాలనేది రాహుల్ గాంధీ కోరిక.. వెనుక బడితన తరగతుల వారికి న్యాయం చేయాలన్నది మా ఆకాంక్ష అని తెలిపారు. సర్వే 1లక్ష 3వేల 889 మంది పాల్గొన్నారు. భారతదేశ చరిత్రలో సామాజిక న్యాయం సాధించడంలో సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు.

### కులగణన సర్వేలోని ముఖ్యాంశాలు ఇవే :

- తెలంగాణ రాష్ట్రంలోని 3,54,77,554 మంది వివరాల నమోదు.
- మొత్తం 1,12,15,131 కుటుంబాల వివరాలు నమోదు చేశారు.
- కులగణన సర్వేలో పాల్గొన్న జనాభా 96.90 శాతం మంది.
- కులగణన సర్వేలో పాల్గొనని జనాభా 3.10 శాతం మంది
- కులగణన సర్వే ప్రకారం తెలంగాణలో ఎస్సీల జనాభా 17.43 శాతం
- ఎస్టీల జనాభా : 10.45 శాతం మంది
- రాష్ట్రంలో బీసీల జనాభా : 46.25 శాతం మంది
- రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల బీసీల జనాభా 10.08 శాతం మంది
- ముస్లిం మైనారిటీ బీసీలు సహా మొత్తం బీసీల జనాభా 56.33 శాతం
- రాష్ట్రంలో ముస్లిం మైనారిటీ ఓసీల జనాభా 2.48 శాతం
- రాష్ట్రంలో మొత్తం ముస్లిం మైనారిటీల జనాభా 12.56 శాతం
- రాష్ట్రంలో మొత్తం ఓసీల జనాభా 15.79 శాతం

# 4న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే కేబినెట్ సబ్‌కమిటీకి ప్లానింగ్ కమిషన్ అధికారులు కులగణన నివేదిక అందజేశారు. బీసీ రిజర్వేషన్లను పెంచడం కోసం కీలక నిర్ణయం తీసుకుని, పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానించి, ఆ తర్వాత కేంద్రానికి పంపే అవకాశాలు ఉన్నాయి. కులగణన సర్వేలో బీసీలు 55.85 శాతం ఉన్నట్లు సబ్‌కమిటీ నివేదికలో పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం పథకాలు, రిజర్వేషన్ల అమలు చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేయనుంది. దీని కోసం న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా రిజర్వేషన్లు అమలు చేయడానికి రేవంత్ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది.

ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి బీసీల కోటా 40 శాతం పెంచుతామని చెప్పారు. దానికి అనుగుణంగానే 50 రోజుల పాటు కులగణన సర్వే చేయించారు. మొత్తం లక్షా 3,889 మంది అధికారులు సర్వే చేశారు. తెలంగాణలో 96.9శాతం కుటుంబాలు ఉన్నట్లు నివేదికలో తేల్చారు. ఈ సర్వేలో 3 కోట్ల 54 లక్షల మంది తమ వివరాలు నమోదు చేసుకున్నారు. 3.1శాతం సర్వేలో వివరాలు నమోదు చేయించుకోలేదని నివేదికలో కమిటీ తెలిపింది. అసెంబ్లీలో కులగణనపై చర్చించిన తదుపరి సభ ఆమోదం తెలపనుంది.

# ఎమ్మెల్యేల రమస్య భేటి...

## ఢిల్లీ వెళ్లనున్న సిఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

తాజాగా తెలంగాణలో 11మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య భేటీ సంచలనంగా మారింది. అంతేకాదు అధికార పార్టీలో ఈ అంశం తీవ్ర దుమారం రేపుతోంది. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ భేటీ వెనుక కీలకపాత్ర పోషించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రుల తీరుకు వ్యతిరేకంగానే ఈ సమావేశం జరిగినట్లు సమాచారం. ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క, రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఎమ్మెల్యేలు గుస్సాగా ఉన్నారని తెలుస్తోంది. అయితే 11 మంది ఎమ్మెల్యేల సమావేశం వెనుక ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన సీనియర్ మంత్రి కోమటి రెడ్డి హస్తం ఉందన్న వార్తలు వస్తున్నాయి. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సదరు మంత్రికి ముఖ్య అనుచరుడు కావడంతో అనుమానాలకు బలం చేకూరుస్తోంది. మరోవైపు ఎమ్మెల్యేల సమావేశం నిర్వహించిన అనిరుధ్ రెడ్డి త్వరలోనే మీడియా ముందుకు వస్తారని తెలుస్తోంది.మరోవైపు తెలంగాణ కాంగ్రెస్ తమ అధికార సోషల్ మీడియాలో ప్రజల పాలన కావాలా.. రాష్ట్రంలో ఫామ్‌హౌజ్ పాలన కావాలా... అంటూ ఓ పోల్ నిర్వహించారు. ఈ పోల్‌లో అధికార పార్టీకి నెటిజన్లు దిమ్మతిరిగే మైండ్ బ్లాంక్ అయ్యే షాక్ ఇచ్చారు.ఇదంత కాంగ్రెస్ పార్టీలో రేవంత్ పెత్తనాన్ని తట్టుకోలేని కొంత మంది కాంగ్రెస్ నేతలు చేసిన పనిగా చెబుతున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీలో కొంత మంద ఎమ్మెల్యేల రమస్య భేటి నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లనున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య భేటీ నేపథ్యంలో సీఎం హస్తిన పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. పదకొండు మంది ఎమ్మెల్యేల రహస్య భేటీపై అధిష్టానంతో చర్చించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలపైనా ఫోకస్ పెట్టనున్నారు. మరోవైపు ఢిల్లీ శాసన సభ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు.

### 'కాంగ్రెస్ ఎమ్మెల్యేల భేటీ నిజమే' - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

శనివారం సాయంత్రం జరిగిన మంత్రుల భేటీలో ఈ వ్యవహారంపై చర్చ జరగ్గా.. గట్టిగానే వ్యవహరిద్దామని సీఎం, కొందరు మంత్రులు పేర్కొన్నట్లు తెలిసింది.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య సమావేశంపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఎమ్మెల్యేలు సమావేశమైన మాట నిజమేనని స్పష్టం చేసారు. కానీ తాము రహస్యంగా భేటీ కాలేదని చెప్పారు. నియోజకవర్గాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యేలు కలిసి మాట్లాడుకోవద్దా? అని ప్రశ్నించారు. తాను ఏ ఫైల్ కూడా రెవెన్యూ మంత్రి దగ్గర పెట్టలేదన్నారు. సీఎం రేవంత్, దీపాదాస్ మున్షీని కలిశాక పూర్తి వివరాలు చెబుతానని అన్నారు.ఎమ్మెల్యేలు భేటీ అయిన మాట నిజమే. నేను ఏ ఫైల్‌ను రెవెన్యూ మంత్రి దగ్గర పెట్టలేదు. అసలు అది ఏ ఫైల్ అనేది ఎంపీ మల్లు రవి గారు చెప్పాలి. మేమేం రహస్యంగా సమావేశం కాలేదు. అధిష్టానికి చెప్పాల్సింది చాలానే ఉంది. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కలిశాక అన్ని విషయాలు మాట్లాడుతా.. అన్ని వివరాలు చెబుతా. నా క్యారెక్టర్‌ను తప్పుగా చూపిస్తే ఊరుకునేదే లేదు. ఎవరి చరిత్ర ఏంటో అందరికీ తెలిసిందే. అన్ని ఆధారాలతో పెద్దలతో మాట్లాడుతా' అని అనిరుధ్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు.ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య భేటీ వార్తలపై ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా స్పందిస్తున్నారు. తాము ఏ రహస్య సమావేశంలోనూ పాల్గొనలేదని వరంగల్ ఈస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెల్లడించారు. ఉద్దేశపూర్వకంగా కొందరు కావాలనే ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారన్నారు. తనపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై పరువు నష్టం దావా వేయనున్నట్లు రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి ఈ అంశంపై ఫిర్యాదు చేస్తానన్నారు.

## కిషన్ రెడ్డి.. బండి మంత్రి పదవులకు

# రాజీనామా చేయండి

### : టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ అభివృద్ధికి నిధులను రాబట్టేందుకు బీజేపీ ప్రభుత్వం.. మోదీపై యుద్ధం ప్రకటించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రానికి రావలసిన వాటాను తెచ్చుకునే విషయంలో అందరం కలిసి పోరాడదామన్నారు. రాజకీయ కారణాలతో కావాలనే.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని... కాంగ్రెస్ ప్రభుత్వం.. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టే పథకాలను చూసి ఓర్వలేక అణగదొక్కేందుకు.. బడ్జెట్ లో తెలంగాణకు ఎలాంటి కేటాయింపులు చేయలేదన్నారు. గద్దర్ విషయంలో కూడా కేంద్రం మొండి వైఖరిని అవలంభిస్తుందన్నారు. కేంద్రం దిగివచ్చి తెలంగాణకు రావలసిన నిధులు ఇచ్చేవరకు ఉద్యమం కొనసాగిస్తామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బీజేపీకి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ తరుపున కేంద్రంలో మంత్రులుగా ప్రాతనిథ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి.. బండి సంజయ్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

## భేషజాలకు పోకుండా

# హైడ్రా దుకాణం బంద్ చేయండి

### : హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికైనా భేషజాలకు పోకుండా హైడ్రా దుకాణాలు బంద్ చేయండి.. హైడ్రా వల్ల అపార్ట్‌మెంట్లు అమ్ముడుపోవడం లేదు. హైడ్రా భయంతో కొనేందుకు వెనుకడుగు వేస్తున్నారు. చేసిన అప్పులకు మిత్తిలు కట్టలేకపోవడం, లోన్లు రాకపోవడం, భవిష్యత్ ఆగమ్యగోచరంగా మారడం, నమ్మకం కుదరక చివరకు ప్రాణాలు తీసుకుంటున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

### మరి కూలగొట్టిన ఇండ్ల సంగతి ఏంది..?

హైడ్రా పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశావు. విదేశాల్లో ఉన్న వారు ఇక్కడ ఇండ్లు కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం లేదు. ఎందుకంటే హైడ్రాకు భయపడుతున్నారు. పెట్టుబడులు పెట్టేందుకు కూడా భయపడుతున్నారు. వేణుగోపాల్ రెడ్డి లాంటి చిన్న బిల్డర్లు.. ప్రభుత్వాన్ని గ్రాంట్, అప్పు అడగకుండా తాము బతుకుతూ పది మందిని బతికిస్తున్నారు. హైడ్రా పేరుతో పర్మిషన్లు ఉన్న ఇండ్లను కూలగొడితివి. కోర్టు మొట్టికాయలు వేయడంతో పర్మిషన్ల ఇండ్ల జోలికి వెళ్లడం లేదు అని ప్రకటన చేస్తివి. మరి కూలగొట్టిన ఇండ్ల సంగతి ఏంది..? అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు.

### బిల్డర్లలో పాజిటివిటి లోపించింది..

మూసీ పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టే ప్రయత్నం చేస్తివి. ఆగమాగం, అనాలోచిత నిర్ణయాల వల్ల హైదరాబాద్‌లోని బిల్డర్లలో పాజిటివిటి లోపించింది. రియల్ ఎస్టేట్ ఆగమాగమైపోయింది. రేవంత్ నిర్ణయాల వల్ల పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు భూములు అమ్ముదామంటే కూడా అమ్ముడుపోతలేవు. కేసీఆర్ పాలనలో విదేశాల నుంచే కాకుండా ఉత్తర భారతదేశం వారు పెట్టుబడులు పెట్టారు. ఇప్పుడు హైదరాబాద్ నుంచి పెట్టుబడిదారులు వెళ్తున్నారు అని హరీశ్‌రావు తెలిపారు.

### మరే బిల్డర్‌కు ఇలాంటి సమస్య రాకూడదు..

బిల్డర్స్ అసోసియేషన్స్ వేణుగోపాల్ రెడ్డి కుటుంబానికి అండగా నిలవాలి. మరే బిల్డర్‌కు ఇలాంటి సమస్య రాకూడదు. రేవంత్ రెడ్డి ఆత్మవిమర్శ చేసుకుని, రెడ్డి కుటుంబాన్ని పరామర్శించాలి. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో అర్థం చేసుకుని, పరిస్థితిని చక్కదిద్దాలి. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీలో ఎందుకు అనుమతులు ఆలస్యం అవుతున్నాయి. అధికారుల వేధింపులు ఎక్కువై పోయాయి. ముఖ్యమంత్రిగా, మున్సిపాల్ మంత్రిగా రేవంత్ రెడ్డినే చొరవచూపాలి అని హరీశ్‌రావు సూచించారు.

### పదవులు శాశ్వతం కాదు.. ప్రజల ప్రాణాలు ముఖ్యం..

రాజకీయాలు, పదవులు శాశ్వతం కాదు.. ప్రజల ప్రాణాలు ముఖ్యం. వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. రియల్ ఎస్టేట్ రంగం పూర్వవైభవం పొందే విధంగా ప్రభుత్వం చొరవచూపాలి. ఆయన కుటుంబ సభ్యుల మాటలు వింటుంటే.. మూడు నాలుగు నెలల నుంచి ఎంతో క్షోభ అనుభవించినట్లు తెలుస్తుంది. ఎల్ఐసీలో ఉన్న రూ. 18 లక్షలు తీసుకొచ్చి అప్పులు కట్టి చనిపోయాడు. ఒక నిజాయితీ పరుడు. ఆత్మగౌరవం కలిగిన వాడు కనుక అవమానం పాలు కావొద్దు అని అప్పుల వారికి అప్పులు కట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్య పరిష్కారం కాదు.. కుటుంబ సభ్యులను బాధ పెడుతాయి.. ధైర్యంగా ఎదుర్కోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాల వల్లే చివరకు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. ఆ కుటుంబానికి అండగా నిలబడి పార్టీ తరపున సహాయం అందిస్తాం. అసోసియేషన్లు ముందుకు వచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలి అని హరీశ్‌రావు కోరారు.

## బిల్డర్ వేణుగోపాల్ రెడ్డిది

# ప్రభుత్వం హత్యే

### : హరీశ్‌రావు

భార్య పేరు మీద లోన్ అప్లై చేసి.. కో అప్లికేంట్‌గా వేణుగోపాల్ రెడ్డి ఉంటే.. నువ్వు బిల్డర్ కాబట్టి అప్పు ఇవ్వమని బ్యాంకర్లు అన్నారట అని హరీశ్‌రావు తెలిపారు.ఈ 14 నెలల కాంగ్రెస్ పాలనలో ఒక అపార్ట్‌మెంట్ కూడా అమ్ముడు పోక, బ్యాంకులకు పోతే అప్పు రాక, దిక్కుతోచని పరిస్థితుల్లో ఆత్మస్థైర్యం కోల్పోయి వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. నిజంగా యువ బిల్డర్. ఇప్పుడిప్పుడే పైకి వస్తున్నాడు.. 39 ఏండ్ల వేణుగోపాల్ రెడ్డికి ఐదేండ్ల పాప ఉంది. రాత్రంతా నాన్న.. నాన్న అని పాప ఏడుస్తూ ఉందని తల్లి రోదిస్తుంటే హృదయం ద్రవీంచిపోయింది. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి కళ్లు తెరవాలి.. మరిన్ని ప్రాణాలు పోకుండా చూడండి అని ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, చేనేత కార్మికులు, ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు.. చివరకు బిల్డర్లు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలు - 15లోపే షెడ్యూల్

### : మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఫిబ్రవరి చివరి వారం లేదా మార్చి మొదటి వారంలో ఎన్నికలు : పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమగ్ర కుటుంబ సర్వేపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ ఎన్నికల అంశం కూడా చర్చకు వచ్చింది. ఎన్నికలకు సన్నద్ధంగా ఉన్నామంటూ పంచాయతీరాజ్,ఎన్నికల సంఘం అధికారులు తెలిపినట్లు తెలుస్తోంది. కులగణన నివేదిక కేబినెట్ సబ్‌కమిటీకి నేడు అందింది.దీనిపై కేబినెట్‌లో చర్చించాక 5న అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించే వీలుంది. కేంద్రం స్పందన ఎలా ఉన్నా రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకొని ఫిబ్రవరి చివరి వారం లేదా మార్చి మొదటి వారంలో గ్రామ పంచాయతీల ఎన్నికలకు వెళ్లాలనే కార్యాచరణతో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

# అమానవీయ ఘటన

## గూడులేక అంబులెన్స్‌లోనే మృతదేహం

మొదటి పేజీ తరువాయి



వివరాల్లోకి వెళితే.. సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన సంతోష్ అనే వ్యక్తి చేనేత కార్మికుడు. అతడికి భార్య, ముగ్గురు ఆడ పిల్లలు, ఓ కుమారుడు సంతానం. సంతోష్‌ది నిరుపేద కుటుంబం కావటంతో సొంతిల్లు కట్టుకోలేదు. పట్టణంలోని అద్దె ఇంట్లోనే ఉంటూ చేనేత కార్మికుడిగా జీవనం సాగిస్తున్నాడు. అయితే గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సంతోష్.. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడు. దీంతో హాస్పిటల్ సిబ్బంది మృతదేహాన్ని అప్పగించారు. అయితే వారికి పట్టణంలో సొంతిల్లు లేదు. అద్దె ఇంట్లోకి తీసుకువెళ్లలేని పరిస్థితి.

ఏం చేయాలో తోచని ఆ కుటుంబ సభ్యులు.. అంబులెన్స్‌లోనే రాత్రంతా శవాన్ని ఉంచారు. మృతదేహంతో పాటు కుటుంబ సభ్యులు కూడా రాత్రంతా నడిరోడ్డుపైనే గడిపారు. ఈ ఘటన చూసి చలించి పోయిన కొందరు స్థానికులు తోచినంత సాయం చేసి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. విషయం తెలుసుకున్న సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి సంతోష్ కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పించారు. ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. కాగా, జిల్లా కలెక్టర్ ఘటనపై స్పందించారు. ఆ కుటుంబ పరిస్థితికి చలించిపోయి డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు చేశారు. అంత్యక్రియలకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో స్థానికులు, అధికారుల సాయంతో సంతోష్ అంత్యక్రియలు పూర్తి చేశారు.

# విశ్వవిజేత భారత్

## అదరగొట్టిన తెలంగాణ అమ్మాయి త్రిష

## కుప్పకూలిన దక్షిణాఫ్రికా.. తెలుగమ్మాయి అదుర్స్.

మొదటి పేజీ తరువాయి

ఈ ఫైనల్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్?కు దిగిన దక్షిణాఫ్రికాను భారత అమ్మాయిలు కుప్పకూల్చేశారు. ఈ టోర్నీలో బ్యాటింగ్?లో చెలరేగిన తెలుగమ్మాయి గొంగడి త్రిష తుదిపోరులో బంతితోనూ అదరగొట్టేశారు. ఈ మ్యాచ్?లో మూడు వికెట్లను దక్కించుకున్నారు. పరుణిక సిసోడియా, ఆయుషి శుక్లా, వైష్ణవి శర్మ తలా రెండు వికెట్ల తీసుకోగా.. షబ్నం షకీల్ ఓ వికెట్ పడగొట్టారు. భారత బౌలర్లు చెలరేగడంతో దక్షిణాఫ్రికా అమ్మాయిల జట్టు 20 ఓవర్లో 82 పరుగుల స్వల్ప స్కోరుకే ఆలౌటైంది. మీక్ వాన్ వూస్ట్ (23), జెమా బోథా (16) కాసేపు నిలిచారు. మిగిలిన బ్యాటర్లు విఫలమయ్యారు. ఏడుగురు దక్షిణాఫ్రికా బ్యాటర్ల సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. భారత అమ్మాయిలు బౌలింగ్‌లో సత్తాచాటి ఆ జట్టును కూల్చేశారు.

### సూపర్ త్రిష.. భారత అలవోక గెలుపు.

ఇప్పటికే ఈ టోర్నీలో అద్భుత ఆట తీరుతో మెప్పించిన తెలుగమ్మాయి గొంగడి త్రిష ఫైనల్?లో దుమ్మురేపారు. 33 బంతుల్లోనే అజేయంగా 44 పరుగులు చేశారు. 8 ఫోర్లు బాదారు. త్రిష చివరి వరకు నిలిచి టీమిండియాను గెలుపుతీరం దాటించారు. స్వల్ప లక్ష్యఛేదనలో కమలిని (8) త్వరగానే ఔటైనా.. త్రిష, సానికా చల్కే (22 బంతుల్లో 26 పరుగులు నాటౌట్) దూకుడుగా ఆడారు. ముఖ్యంగా త్రిష హిట్టింగ్ చేస్తూ ముందుకు సాగారు. దీంతో భారత్ 11.2 ఓవర్లలో ఒక్క వికెటే కోల్పోయి 84 పరుగులు చేసింది. 52 బంతులు మిగిలి ఉండగానే అలవోకగా గెలిచింది. రెండోసారి అండర్ 19 మహిళల వరల్డ్ కప్‌ను భారత అమ్మాయిలు కైవసం చేసుకున్నారు. ప్లేయర్ ఆఫ్ ది ట్రోర్నీగా త్రిష.

ఈ ప్రపంచకప్?లో భద్రాచలం అమ్మాయి, తెలుగు ప్లేయర్ గొంగడి త్రిష అద్భుత ప్రదర్శన చేశారు. ఈ టోర్నీలో 7 మ్యాచ్?ల్లో 309 పరుగులతో అదరగొట్టారు. 77.25 యావరేజ్ నమోదు చేశారు. అండర్ 19 టీ20 మహిళల ప్రపంచకప్?లో సెంచరీ చేసిన తొలి ప్లేయర్‌గానూ చరిత్ర సృష్టించారు. బౌలింగ్?లో ఏడు వికెట్లను కూడా త్రిష పడగొట్టారు. త్రిషకు ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు దక్కింది. ఫైనల్?లోనూ ఆల్?రౌండ్ ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కూడా ఈ తెలుగమ్మాయికే కైవసం అయింది. త్వరలోనే భారత సీనియర్ మహిళల జట్టులో త్రిషకు చోటు దక్కడం ఖాయంగా కనిపిస్తోంది.



# కవితతో బీసీ సంఘాల భేటీ

## కుల గణన సర్వే నివేదికపై చర్చ



హైదరాబాద్: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో బీసీ సంఘాలు, జాగృతి నాయకులు ఆదివారం ఆమె నివాసంలో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ క్యాబినెట్ సబ్‌కమిటీకి అందజేసిన కులగణన సర్వేలోని వివరాలపై చర్చించారు. సబ్ కమిటీ చైర్మన్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించిన గణాంకాలపై అధ్యయనం చేశారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడంలో ఎదురయ్యే ఇబ్బందులు, సాధ్యాసాధ్యాలపై చర్చించారు.

### జనగణన ఇంకెప్పుడు?

దేశవ్యాప్తంగా జనగణనను ఎప్పుడు చేపడతారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జనగణనను కేంద్రం విస్మరించిందని ఎక్స్ వేదికగా విమర్శించారు. జనాభా లెక్కలు లేకుండా ప్రగతి ఎలా సాధ్యం? దేశ సామాజిక, ఆర్థిక పరిస్థితి ఎలా తెలుస్తుంది? అని నిలదీశారు.జనగణన లేకుంటే వృద్ధికి ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రగతిశీల విధానాలకు జనాభా లెకలు తప్పనిసరి అని, జనగణనపై కేంద్రం తక్షణమే ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

## చలో హైదరాబాద్- లక్ష డపులు వెయ్యి గొంతుకలు విజయవంతం చేయండి



ముస్తాబాద్,02 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఈనెల 7 తేదీన నిర్వహించే మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమం గోడ పోస్టర్ను మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు కొమ్మెట రాజు గౌరవ అధ్యక్షులు సుంచు మల్లయ్య పట్టణ అధ్యక్షులు నల్ల బుచ్చయ్య లతో కలిసి గోడ పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయుటకై హైదరాబాదులో నిర్వహించే లక్ష డప్పులు 1000 గొంతుకలు కార్యక్రమానికి మండలంలోని మాదిగ కుల బాంధవులు ప్రతి ఒక్కరు డప్పులు తీసుకొని అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ సిసి రోడ్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు

## మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి



పెద్ద మందడి,02 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలో వివిధ గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణానికి 1.95 ఒక కోటి తోబై ఐదు లక్షలు మంజూరైనట్లు మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి తెలిపారు.నిధులు మంజూరు చేసిన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంత్రి సీతక్క గారికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో దళిత వాడలు ఎంతో అభివృద్ధి దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని వారు అన్నారు.సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి,ఎమ్మెల్యే మెగారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దిలేటి, కృష్ణయ్య, మల్లికార్జున్ ,గట్టు మన్నెం,రాజు, ఆంజనేయులు, గట్టు రాజు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే పురస్కార్ అవార్డుకు ఎంపికైన రామకృష్ణాపూర్ కరాటే కోచ్ జూల శ్రీనివాస్






రామకృష్ణాపూర్,02 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ : ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే పురస్కార్ అవార్డు కి ఎంపికైన ఘనత మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణం నివాసి జూల శ్రీనివాస్ కి దక్కింది , కరాటే కోచ్ జూల శ్రీనివాస్ ప్రతి సంవత్సరం 2000 మంది విద్యార్థిని విద్యార్థులకు కరాటే శిక్షణ మరియు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణను అందజేస్తున్నారు ఇలా 20 సంవత్సరాల అనుభవం కలిగిన కరాటే కోచ్ శ్రీనివాస్ ని కేశవ్ కరాటే అకాడమీ ఇండియా వారు గుర్తించి జుల శ్రీనివాస్ కి గత నెల 21వ తారీకు హైదరాబాదులో కేశవ్ కరాటే అకాడమీ ఇండియా వారు బిర్లా టెంపుల్ ఆడిటోరియంలోమార్షల్ ఆర్ట్స్ పురస్కార్ అవార్డును అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీలంక, బంగ్లాదేశ్, సౌత్ అరేబియా, క్రీడాకారులు మాస్టర్లు పాల్గొన్నారు. కోచ్ జూల శ్రీనివాస్ ని డిస్టిక్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ మంచిర్యాల ప్రెసిడెంట్ విజ్జిగిరి రవి జనరల్ సెక్రటరీ మాటూరి శివమహేష్ ట్రెజరర్ ఎనగందుల వెంకటేష్ అభినందించారు.

# బాల వికాస సేవలు అభినందనీయం

## బాలవికాస బాలల పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా.

## కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్

## బాలవికాస పిల్లలు తమ అనుభవాలను, తమ తల్లిదండ్రులు క్షణిక ఆవేశంలో



జమ్మికుంట ఫిబ్రవరి 02( క్రాంతిన్యూస్ ): కరీంనగర్ జిల్లా జమ్మికుంట కేంద్రంలో బాలక్క ఆశయ సాధనలో కలిసి పయనిద్దామని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో వికాస(అనాథ) బాలల పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. బాలవికాస పిల్లలు తమ అనుభవాలను, తమ తల్లిదండ్రులు క్షణిక ఆవేశంలో ఆత్మహత్యలు చేసుకోవడం వల్ల ఎంతో ఇబ్బందులు పడుతున్నామని, బాల వికాస పిల్లలు వారి అనుభవాలు తెలియజేశారు. జమ్మికుంటలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలోవికాస బాలల పుట్టినరోజు వేడుకలకు ప్రణవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనకు బాల వికాస కోఆర్డినేటర్లు సభ్యులు కోలాట నృత్యాలతో పూలు చల్లుతూ బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సమాజ సేవలు అభినందనీయమని అన్నారు. వికాస బాలల పుట్టినరోజు వేడుకలకు హాజరు కావడం నా అదృష్టంగా భావిస్తున్నానని, కన్నతల్లిని ఉన్న ఊరును మర్చిపోకూడదనే నానుడిని నిజం చేస్తూ బాలక్క విదేశాల్లో ఉండి ఇక్కడ చేస్తున్న సమాజసేవలో ప్రతి ఒక్కరం పాలు పంచుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని,. కాలుష్యం పెరిగిపోయి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, దానిని నివారించడానికి ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ నిషేధించాలని బాల వికాస పేరుతో బట్ట బ్యాగులు తయారు చేయించి అందరికీ అందజేయాలని వికాస బాలలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, వికాస బాలలకు అందరూ తన వంతు సహాయ సహకారాలు ప్రేమ అభిమానాలు అందించాలని సూచించారు. వికాస బాలల పుట్టినరోజుకు తమ తమ పనులు విడిచిపెట్టుకొని ఇంత పెద్ద మొత్తంలో హాజరైన బాల వికాస తల్లులకు అభినందనలు తెలియజేశారు. బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ 8 రాష్ట్రాలలో 7000 మంది సభ్యులతో విస్తరించి సేవలందించడం గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక, శివకుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గూడెపు సారంగపాణి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు ఎగ్గేటి సదానందం, దీక్షిత్ గౌడ్, నాయినేని రాజేశ్వరరావు ,తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీపతి రెడ్డి, ఎండి రషీద్, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్, బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, బాలవికాస కోఆర్డినేటర్లు, అమూల్య ,బాలవికాస సభ్యులు వికాస బాలలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ సీసీ రోడ్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి నిధులు మంజూరు



గోపాల్ పేట్,02 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): వనపర్తి జిల్లా గోపాలపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి 1కోటి 7లక్షలు రూపాయల నిధులు మంజూరైనట్లు ఉమ్మడి గోపాల్ పేట్ మండలాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంద సత్య శీల రెడ్డి కాంగ్రెస్ పార్టీ తెలిపారు.వనపర్తి నియోజకవర్గంలో గోపాల్ పేట్ మండలం లోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రెండు కోట్ల 1.7 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఉమ్మడి గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందా సత్య శీల రెడ్డి. జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్,టౌన్ టౌన్ అధ్యక్షులు శివన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఆయన విలేఖరులతో మాట్లాడారు.మండలం లోని గోపాల్ పేట్ మండల కేంద్రానికి 25 లక్షలు,బుద్ధారం గ్రామానికి 12 లక్షలు,పోల్కెపాడు గ్రామానికి 15 లక్షలు సాకలపల్లి గ్రామానికి5 లక్షలు,తాడిపర్తి గ్రామానికి 5లక్షలు, చెన్నూరు గ్రామానికి 5 లక్షలు,మున్ననూరు గ్రామానికి 5 లక్షలు, జయన్న తిరుమలాపురం గ్రామానికి 5 లక్షలు,ఎదుట్ల గ్రామానికి 10 లక్షలు ఏదుల మండలానికి 15 లక్షలు, అనంతపురం గ్రామానికి 5 లక్షలు,చౌప్పున మంజూరైనట్లు తెలిపారు. నిధులు మంజూరు చేసిన పంచాయతీరాజ్ %ద% గ్రామీణ అభివృద్ధి మంత్రి సీతక్క గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే మాజీ మంత్రి గ్రామాలను అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని అన్నారు.గోపాల్ పేట్ మండలంలోని సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తా అన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలుయాదవ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఆర్టిఐ చైర్మన్ కొంకి రమేష్,మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రావు, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యం.డి బాలపీరు,మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య,మాజీ ఎంపీపీ చంద్రశేఖర్,కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్,కర్రోళ్ల శ్రీరాములు, కవెల రాములు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ నిర్మాతను అందించిన మహానుభావుడు రాంజీ బాబా



వాంకిడి,02 ఫిబ్రవరి ( క్రాంతిన్యూస్ ): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అందించిన మహానుభావుడు రాంజీ బాబా అంబేద్కర్ ( రాంజీ సత్పాల్), అని భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్ అన్నారు. ఆదివారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన రాంజీ సత్పాల్ 112 వ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. సైన్యంలో సుబేదార్ గా పనిచేసిన రాంజీ బాబా సత్పాల్ కు సమాజంలో అంటరానితనంతో పాటు, ఆర్థిక ఇబ్బందులు కలిగిన తన కుమారుడు భీమ్ రావ్ అంబేద్కర్ చదివించడంలో వెనకడుగు వేయకుండా ఉన్నత చదువులను చదివించడానికి అహర్నిషలకు చేసిన గొప్ప దేశభక్తి గల నాయకుడని కొనియాడారు. నేటి ఆధునిక సమాజంలో దళితులు కూడా తమ పిల్లలను ఎన్ని కష్టాలకైనా వచ్చి బాగా చదివించాలని చదవాలనే మనస్థితిగతులు మారతాయని మనం రాంజీ సత్పాల్ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలో అందరూ ఉన్నత చదువులు చదివి సమాజానికి తిరిగి కొంతైనా సేవ చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు దుర్గం హంసరాజ్ బౌద్ధ సమాజ అధ్యక్షులు విలాస్ కోబ్రాగానే రాజేంద్రప్రసాద్ మహాత్మా రోషన్ ఉప్రే, విజయ్ ఉప్రే, దుర్గం రాకేష్, ఇంద్రజిత్ ఉప్రే, రామ్ తేంకే ప్రతాప్ దుర్గం మనోజ్ జాడే వెంకట్, ప్రదీప్ ,శ్రీధర్ ,యోగేందర్ సెల్వట్కర్ భీమ్రావు , చునార్కార్ శివాజీ ,నూతన్ ప్రసాద్, జాడే రోషన్, కోబ్రా గడే తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక, శారీరక ప్రశాంతత లభిస్తుంది

## ఆర్ ఆర్ టోర్నమెంట్ ప్రారంభించిన వొడితల ప్రణవ్



జమ్మికుంట ఫిబ్రవరి 02( క్రాంతిన్యూస్ ): కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రంలో ఆదివారం రోజున ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆర్ఆర్ క్రికెట్ టోర్నీని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రణవ్ మాట్లాడుతూ క్రీడలతోనే శారీరక మానసిక ప్రశాంతత లభిస్తుందని, పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆర్ ఆర్ క్రికెట్ టోర్నీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆటల పోటీలను ప్రణవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కాసేపు క్రికెట్ ఆడిన ప్రణవ్ ఇంటర్నెట్ కు దూరంగా మైదానానికి దగ్గరగా ఉంటే ఆరోగ్యం బాగుంటుందని, ఆరోగ్యం బాగుంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడలను తాను ఎప్పుడు ప్రోత్సహిస్తానని, క్రీడల పట్ల తనకు మక్కువ ఎక్కువగా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఆర్.కప్ నిర్వాహకులు రాజు,సతీష్, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ నాయకులు, సాయిని రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడెపు సారంగపాణి, పూదరి రేణుకా, శివ గౌడ్ ,మార్కెట్ వైస్ చైర్మన్ ఏర్రం సతీష్ రెడ్డి, దొడ్డే సదానందం, అనిల్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు ప్రదర్శనను ఫిబ్రవరి 7న విజయవంతం చేయండి

### ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి



పరకాల,02 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశానుసారం ఈనెల 7న తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఈరోజు పరకాల మండలం నాగారం గ్రామంలో ప్రచారం నిర్వహించి నూతన గ్రామ కమిటీ నిర్మాణం చేసిన అనంతరం ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గ్రామ మాదిగ రక్త బంధువులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిర చిటికెన పుల్ల సంకన డప్పు వేసుకొని ప్రతి ఇంటి నుండి బయలుదేరి హైదరాబాద్ కు తరలివచ్చి మాదిగల ఆత్మగౌరవానికి ప్రతీక అయినటువంటి డప్పును ప్రపంచానికి చాటి చెప్పేలా లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు నాగారం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షునిగా పసుల రాజశేఖర్ మాదిగ ఉపాధ్యక్షులుగా పసుల రవి చిలువేరు సాంబయ్య మాదిగలు ప్రధాన కార్యదర్శిగా రామంచ ఆదినారాయణ మాదిగ కార్యదర్శిగా పోలేపాక రాజేష్ పసుల భీమరాజు మాదిగలు ప్రచార కార్యదర్శిగా పసుల మధుకర్ మాదిగ కోశాధికారిగా పసుల సాంబయ్య మాదిగ గౌరవ సలహాదారులుగా పసుల సంపత్ పసుల శ్రీనివాస్ ఈర్ల అశోక్ బొమ్మకంటి శంకర్ పసుల రమేష్ మాదిగలను కార్యవర్గ సభ్యులుగా మామిడి రత్నాకర్ పరికి శ్రీనివాస్ రత్న కరుణాకర్ పసుల స్వామి మామిడి స్వామి మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో నాగారం మాదిగ రక్త బంధువులు పాల్గొన్నారు.




# మోదీ పాలనలోనే ఆదాయపు పన్నుపై అధిక మినహాయింపు పరిమితులు ఇవ్వబడ్డాయి

## సోషల్ మీడియా కన్వీనర్ సురేష్ చింతకింది



మొదటి నుండి మధ్య తరగతి ప్రజల ప్రగతికి పాటుపడిన ఏకైక ప్రధాని మన నరేంద్ర మోదీ మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూసిన కల ఈరోజు నెరవేరింది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రూపొందించిన బడ్జెట్ 2025 - 26తో మధ్యతరగతి కుటుంబాలపై, ఉద్యోగులపై ఉన్న పన్ను భారాన్ని తగ్గించింది. రూ. 12 లక్షల వరకు ఆదాయం పై పన్ను మినహాయింపు ప్రకటనతో కొన్ని కోట్ల మంది ప్రజలు సంబరాలు చేసుకోవడానికి కారణమైన ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామనికి ప్రజలందరి తరపున హార్థిక ధన్యవాదాలు..దేశం మొత్తంలో.. 8 కోట్ల మంది పిల్లలకు, కోటి మంది గర్భవతి మహిళలకు మరియు బాలింతలకు, 20 లక్షలకు పైగా కౌమారదశలో ఉన్న ఆడపిల్లలకు పౌష్టికాహారం అందించే విధంగా బడ్జెట్ 2025 - 26 లో అదనపు నిధులు సమకూర్చిన మోదీ సర్కార్. రానున్న 5 సంవత్సరాల్లో ప్రభుత్వ వైద్యశాలల్లో, పాఠశాలల్లో అంతర్జాల సేవలు.. పాఠశాలల్లో ఆధునిక శాస్త్రీయ - సాంకేతిక -వైజ్ఞానిక విద్యను అందించేందుకు అటల్ టింకరింగ్ లాబ్స్ స్థాపనకు శ్రీకారం చుట్టనున్న ప్రధాని మోదీ. మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు ప్రధాని మోదీ శుభవార్త. 2025-26 లో ?12 లక్షల రూపాయల వార్షిక ఆదాయంపై పన్ను రద్దు చేస్తూ బడ్జెట్ సెషన్లో ప్రకటించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# నివాళులర్పించిన చల్లా ధర్మారెడ్డి



పరకాల మండలం వెల్లంపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు పెండ్యాల రవీందర్ తండ్రి పెండ్యాల సమ్మయ్య కొద్దిరోజుల క్రితం మృతిచెందడం జరిగింది.పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం రోజున సమ్మయ్య నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అదేవిధంగా ఇటీవలే మృతిచెందిన వడ్ల మల్లయ్య కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరార్శించారు.ఆయన వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## పరామర్శించిన సమన్వయ కమిటీ సభ్యులు శ్రీ సోదా రామకృష్ణ




ఈరోజు పరకాల మున్సిపల్ 18వ వార్డ్ పరిధిలోని మున్సిపల్ సఫాయి కార్మికుడైన పసుల సారయ్య గారి సతీమణి కీ,,శే,, పసుల రాధమ్మ గారు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను వారి కుమారుడైన కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల శ్రీనివాస్ గార్లను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీ సోదా రామకృష్ణ గారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ ఏకు రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి సదానందం గౌడ్, ఒంటేరు రమేష్, ఒంటేరు సురేష్ మెకానిక్, ఒంటేరు రాజు, ఏకు ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 7న,చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయ వంతం చెయ్యాలి, ఎం ఆర్ పీ ఎస్, గ్రామ కమిటీ అధ్యక్షులు అల్లాపురం వెంకటయ్య.



ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద మాదిగ ఆధ్వర్యంలో తలపెట్టిన లక్షల డప్పులు వేల గొంతుల వాల్ పోస్టర్ ను రిలీజ్ చేసిన సల్బత్తాపూర్ ఎం ఆర్ పీ ఎస్ నాయకులు. మాదిగలు అందరు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమం లో, గ్రామ కమిటీ అధ్యక్షులు అల్లాపురం వెంకటయ్య,నాయకులు ఎక్కేల్లి ప్రమోద్ కుమార్, నప్పురి కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి యువ నాయకుడు రాణా ప్రతాప్ రెడ్డి



బుధరావుపేట గ్రామ వాస్తవ్యులు లింగిడి వెంకటేశ్వర్లు - హేమలత గార్ల కుమారుడు సాయిరాం వినీత వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,బీజేపీ నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట . నాయకులు ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# దామెర మండల పులుకుర్తి గ్రామంలో

## హలో మాదిగ... ఛలో హైదరాబాద్

## వేల గొంతులు - లక్షల డప్పుల మహా ప్రదర్శన వాల్ పోస్టర్ , కరపత్ర ఆవిష్కరణ



పులుకుర్తి గ్రామంలో MRPS వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న గారి పిలుపుమేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించబోయే "లక్షల డప్పులు - వేల గొంతుల" వాల్ పోస్టర్ కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది... ఈ కార్యక్రమం పులుకుర్తి MRPS గ్రామ అధ్యక్షులు పదిమల పాల్ మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులు: MEF దామెర మండల ఇంచార్జ్ జిల్లెల్ల మనోహర్ మాదిగ గారు (HM)MRPS పులుకుర్తి గ్రామ ఉపాధ్యక్షులు ఈదునూరి రాకేష్ మాదిగ, MRPS దామెర మండల అధ్యక్షులు గోవిందు రవికుమార్ మాదిగ, MSF దామెర మండల ఇంచార్జ్ గోవిందు కరుణాకర్ మాదిగ గార్లు హాజరై మాట్లాడుతూ SC రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 07 న హైదరాబాద్ లో జరుగు "లక్షల డప్పులు - వేల గొంతుల" మాదిగల భారీ సాంస్కృతిక మహా ప్రదర్శనకు దామెర మండల కేంద్రంలో ఉన్న ప్రతి మాదిగ ఎంప్లాయిస్ కూడా సహాయ సహకారాలు అందజేయాలని అదేవిధంగా తరలిరావాలని SC రిజర్వేషన్ల వర్గీకరణ సామాజిక న్యాయమని సబ్బండ వర్గాల ప్రజలు,ప్రజాస్వామిక వాదులు మద్దతు తెలుపుతున్నారని అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై ప్రతి ఒక్కరూ ఇంటికి తాళం డప్పును భుజాన వేసుకొని సిద్ధపడి రావాలని MEF దామెర మండల ఇంచార్జ్ జిల్లెల్ల మనోహర్ మాదిగ గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోవిందు మహిపాల్ మాదిగ, గోవిందు చంటి మాదిగ ,జిల్లెల్ల విక్రాంత్ మాదిగ ,పదిమల విశాల్ మాదిగ, కిరణ్ మాదిగ, సుమన్ మాదిగ, మహేందర్ మాదిగ, సారయ్య మాదిగ, పెంచాల రామయ్య, టిప్పర్, ప్రభాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీటిసి నడి కూడా



నడికుడ మండలంలోని నర్సక్క పల్లె సాయిరాం గార్డెన్స్ లో వరికోలు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఓనపాకల రాధ - రాజయ్య కుమార్తె శ్రీవిద్య వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన నడికుడా మండలం మాజీ జెడ్పీటిసి కొడపాక సుమలత కరుణాకర్ కౌకొండ ఎంపీటీసీ సతీష్ తెలంగాణ మాదిగ జర్నలిస్టుల పురం హనంకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్ k. సాయి

# మంద శ్యామ్ కుటుంబానికి సంతాపం




గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన లక్ష్మీపురం గ్రామంలో మందర శ్యామ్ గారి మాతృమూర్తి మంద సుశీలమ్మ గారి 11వ రోజు సందర్భంగా ఆర్ఎస్పీ టీం హనుమకొండ జిల్లా తరపున మంద సుశీలమ్మ గారి నివాళులర్పించడం జరిగింది డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ గారి ఆశయాల సాధనలో మాతో పాటు కలిసి గత కొన్నేళ్లుగా స్వేరోస్ ఎదుగుదలకు స్వేరో ధర్మ ప్రచారానికి స్వేరో ఆశయాల అమలుకు 13 సంవత్సరాలుగా మాతో కలిసి మాలో ఒకరిగా పనిచేస్తున్న మంద శ్యామ్ స్వేరో గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం కొరకు అనేకమైన గ్రామాల్లో పేద బడుగు బలహీన వర్గాల కార్మికుల బిడ్డలకు ఉచితంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి నాయకత్వంలో కందికంటి విజయ్ కుమార్ సారథ్యంలో స్వేరో సర్కిల్ ప్రారంభించి యావత్ తెలంగాణ వ్యాప్తంగా ప్రతి వాడకు పల్లెకు స్వేరో సర్కిల్ ద్వారా చిన్నారి బాలబాలికలకు ఉచితంగా విద్య నేర్పించి గురుకుల పాఠశాలలో గురుకులాల్లో పోటీ పరీక్షలలో పరీక్షలు రాయించి విజయం సాధించి పేద బడుగు బలహీన వర్గాల బిడ్డలకు గురుకులాల్లో సీట్లు వచ్చేలా తీర్చిదిద్దిన స్వేరో సర్కిల్ నిర్మాత డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆశాలతో ఎన్నో కష్టనష్టాలకు ఇప్పటివరకు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి వెంట నడుస్తున్న మంద శ్యామ్ గారి కుటుంబానికి ఆర్ఎస్ టీం హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ అమ్మఒడి శ్రీనివాస్ ఎల్తూరి జిల్లా నాయకులు పెండేల మహేందర్ ఎండి అంజద్ భాష వెంకటేష్ తదితరులు నివాళులర్పించారు.

# జీవ మత్తు వదలరా భవిత నీదేరా

## డ్రగ్స్ మహమ్మారి ని తరిమేయాలి

## సామాజిక అంశాలపై అవగాహన కలిగించే సినిమాలు అవసరం




మాతృక మూవీస్ క్రియేషన్స్ పై నిర్మిస్తున్న జీవా మత్తు వదలరా భవిత నీదేరా అనే షార్ట్ ఫిలిం ఫస్ట్ లుక్ పోస్టర్ ను ఫిలిం నిర్మాత , ప్రముఖ వైద్యులు Ch ప్రదీప్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యులు Ch ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ నేటి యువత, ప్రజలకు డ్రగ్స్ , మత్తుపదార్థాల నిర్మూలన పై అవగాహన అవసరమన్నారు. ఇటువంటి మంచి సందేశాత్మక చిత్రాలను ప్రజలు ఆదరించాలన్నారు. జీవ మత్తు వదలరా భవిత నీదేరా ఫిలిం నిర్మాత డాక్టర్ Ch ప్రదీప్ కుమార్ (శ్రీ సాయి లైఫ్ లైన్ హాస్పిటల్) కరీంనగర్ వారు మాట్లాడుతూ విద్యార్థులు, యువత మత్తుకు బానిస కావద్దని మంచి సందేశాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నామని అన్ని వర్గాల ప్రజలు షార్ట్ ఫిలింను ఆదరించాలని అన్నారు. ముఖ్యంగా తెలంగాణలో పట్టణాల నుండి పల్లెలకు సైతం డ్రగ్ కల్చర్ అలవాటైందని దీనికి ముఖ్యంగా విద్యార్థులు యువత బలవుతున్నారని బంగారు భవిష్యత్తును డ్రగ్స్ కు బానిసై జీవితం నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిలిం డైరెక్టర్ లారా, మాతృక మూవీ క్రియేషన్స్ ఆర్గనైజర్ మాతృక టీవీ MD చార్వాక , మాతృక మూవీ కోర్డినేటర్ పెండ్యాల సుమన్ , పెండ్యాల స్టెల్లా తదితరులు పాల్గొన్నారు.

# విలువలు లేకపోతే వేస్టే!

పిల్లల పెద్దల యెడగడు
మన్ననచే మెలగు సుజన మార్గంబులనీ
వెన్నికొని తిరుగుచుండిన
నన్ని యెడల నెనబడుదువన్న కుమారా!

దీని అర్థం- కుమారా!నీవు చిన్నవారిని,పెద్దవారిని చూచిన యెడల మర్యాదతో,విజ్ఞతతో ప్రవర్తించవలెను.మంచివారు నడుచు మార్గములందు నడువు.అట్లు నీవు ప్రవర్తించుచుండిన యెడల లోకమంతటను ప్రఖ్యాతికెక్కగలవు. అందరూ నిన్ను పొగుడుతారు అదే విలువ.

అవును తగ్గింపులోనే హెచ్చింపు ఖచ్చితంగా ఉంటుంది.ఎంతగా తగ్గించుకుంటే అంతగా హెచ్చింపబడతాము. తమకు తాము హెచ్చించుకుంటే ఖచ్చితంగా వారు తగ్గించబడతారు. జీవితంలో ప్రత్యక్షంగా గమనించాను.

ఇగోలతో పోయి అఘోరించడం కంటే సూపర్ ఇగోతో పోతూ అమూల్యమైన సేవలు అందించవచ్చు.ఎందుకనగా తగ్గింపు ధోరణి గర్వాన్ని దరిచేయనీయదు.దీనికి విరుద్ధంగా గర్వంతో,అహంభావంతో ప్రవర్తిస్తే గతులుతప్పుతాయి.దీన్నే క్లుప్తంగా అతి చేస్తే గతి చెడుతోందంటారు.గర్వం వెనుక నాశనం ఉంటుంది.

తగ్గింపు తత్వం, ఇచ్చిపుచ్చుకునే ధోరణి,తదానుభూతి,సంపూర్ణ మూర్తిమత్వ లక్షణాలను ఆపాదించుకుంటూ జీవిస్తే ఖచ్చితంగా విలువలు ప్రతిబింబిస్తాయి.

విలువలతో జీవించడం అంటే పరిమళంతో జీవితాలు గుభాలించడమే!విలువలను కలిగి ఉంటూ విలువలతో జీవించిన ఎందరో మనకు ఆదర్శప్రాయులుగా, మార్గదర్శకులుగా నిలిచిపోయారు.చరిత్రలో వారు నక్షత్రాల వలె వెలుగుతూనే ఉంటారు.దీనికై అనేక ఉదాహరణలను నేను చెప్పగలిగినా, చిన్న సందర్భాలు చెబుతాను.

శ్రీరాముని తండ్రి చక్రవర్తి.మామ కూడా చక్రవర్తే.ఇక తన పట్టాభిషేకమే తరువాయి.అయినా కొన్ని స్వార్థపూరిత ఆలోచనల ఫలితంగా రాజరికాన్ని తృణప్రాయంగా వదిలి తండ్రి ఆజ్ఞను జవదాటకుండా అరణ్యవాసం కై వెళ్ళాడు. విలువలతో ప్రవర్తించాడు.అందుకే ఆదర్శప్రాయుడుగా మిగిలిపోయాడు.ఇలా ఎందరి గూర్చో చెప్పవచ్చు. దీనికి గల ఏకైక కారణం విలువలతో చక్కగా జీవించడమే!మనిషిగా జీవించడం వేరు,మానవత్వ విలువలతో జీవించడం వేరు.ఈ రెండో కేటగిరీకి చెందిన వారే మహాత్ములు.అలాంటి వారిని చూస్తేనే సృష్టి మరియు ప్రకృతి పులకరించిపోతూ తన సృష్టి ధర్మాన్ని నిర్వహిస్తోంది.పంచభూతాలు సైతం వీరికి సపోర్టివ్ గా ఉంటాయి.చరిత్రను మరియు కొందరి జీవిత చరిత్రలను కూలంకుషంగా పరిశీలిస్తే అనేక వాస్తవాలు వెల్లడవుతాయి.విలువలు లేనిది ఏదైనా వేస్టే!.

ఉదాహరణకు,..సహజవనంలో చెట్లకు ఉన్న సహజంగా ఉండే పూలపై తుమ్మెదలు,తేనెటీగలు వాలుతూ వాటి మధురిమను ఆస్వాదిస్తాయి.అంతేకానీ బజార్లో అతి సుందరంగా,ఎట్రాక్టివ్ గా ఉండే కృత్రిమ ప్లాస్టిక్ పూల దిక్కే చూడవు కదా.!

ఇష్టపడడం అనేది విలువలకు తార్కాణం.విలువ ఎలా కలుగుతుంది?ఎలా పెరుగుతుంది?అని ఆలోచిస్తే మనం చూపే ప్రేమ,నడవడి,ప్రవర్తన,సంస్కృతి,సమగ్ర మూర్తిమత్వ లక్షణాలతోనేనని స్పష్టంగా చెప్పవచ్చు.సోమరితనం,అతినిద్ర,భయం,కోపం,పనులను చేయకపోవడం,అవినీతి,పనులను సాగదీయడం,ఈర్ష్య,ద్వేషం,అసూయలు విలువలను పూర్తిగా హరించి వేస్తాయి.పతనావస్థకు చేరుస్తాయి.చివరికి అవే పాతాళానికి దారి చూపిస్తాయి.ఇవన్నీ దోషాలుగా చెప్పవచ్చు.అయితే పుణ్యకార్యాలు, సేవాభావం, జ్ఞానం,విద్య,వినయం,శీలం అనేవి విలువలను ప్రతిబింబిస్తాయి.జీవితాలకు తగు అర్థాన్ని కలిగిస్తాయి.నీటిని చూడండి ఎక్కడికైనా,ఎప్పుడైనా సరే తగ్గింపు ధరణితో పారుతూ,భూమిలో ఇంకుతూ తనను భద్రపరిచే ప్రాంతాల్లో (కుంటలు,చెరువులు, రిజర్వాయర్లు,ప్రాజెక్టులు) చక్కగా ఇమిడిపోతూ అందరికీ అన్ని విధాలుగా ఉపయోగకరంగా ఉంటూ ప్రత్యేక విలువలను కలిగి ఉంటుంది.నీటి లభ్యత లేనప్పుడు దాని విలువ తెలుస్తుంది.

మరో ఉదాహరణ, సముద్రంలో దొరికే ఒక రకపు అరుదైన చేప చచ్చినదైనా వేలల్లో ధర పలుకుతుంది. దాని విలువ దానిదే మరి.బ్రతికున్నప్పుడు అన్యాయంగా,అక్రమంగా కోట్లకు కోట్లు సంపాదించి,అఖండ డబ్బులు సంపాదించి మనిషి చచ్చిన తరువాత అతని విలువ సున్నా!అడ్డగోలుగా బ్రతికిండు అందుకే చచ్చిండు అనే పేరు కేవలం విలువలు లేకపోవడం వల్లనే వస్తుంది.పరిపూర్ణ మానవత్వ విలువలతో జీవించి,కాలం చేసిన వారిని కడసారి చూసేందుక, కాడి మోసేందుకు అనేకులు వస్తారు. తమ గాఢమైన శ్రద్ధాంజలి ప్రకటిస్తారు.దీనికి విరుద్ధంగా బ్రతికినవారు చస్తే ఎం జరుగుతుందో చూస్తున్నాము కదా!ఇదే విలువలకు నిదర్శనం.ఒక చిన్న బాటిల్ని మంచినీటితో నింపితే దాని ఖరీదు ?5 ఉండవచ్చు.అదే బాటిల్ లోనే పెట్రోల్ నింపితే దాని విలువ 50 రూపాయలు ఉండవచ్చు.అదే బాటిల్లో పాదరసం పోస్తే దాని విలువ వేలలో ఉంటుంది.ఇక్కడ బాటిల్ ఒకటే.కేవలం దానిలోని పదార్థాలు మాత్రమే మారి విలువలు పెంచాయి.అదే రీతిలో వ్యక్తి అంతర్గత సుగుణాలను,ప్రవర్తనలను బట్టి వ్యక్తి విలువలు మారుతుంటాయి.ఇక్కడ శరీర సౌందర్యం కంటే అంతర్గత ఆత్మ సౌందర్యాలు ఘనమైన విలువలని ఇస్తాయి.గుణగణాలే అంతర్గత సౌందర్యానికి ప్రతిబింబాలు.ఇవే విలువలను ఆపాదిస్తూ పెంపొందిస్తాయి.

ఇక మరో చిన్న ఉదాహరణతో ఈ వ్యాసాన్ని ముగిస్తా.ఒక టీచర్ తరగతిలో విద్యార్థులకు 500 రూపాయల నోట్లు చూపిస్తూ,ఇది ఎవరికి కావాలంటే అందరూ కావాలంటూ చేతులెత్తుతారు.టీచర్ అదే నోటును మడిచి ముడతలు చేసిన తర్వాత ఇది ఎవరికి కావాలంటే మరల అందరూ కావాలంటూ చేతులెత్తుతారు.అంటే నోటు నలిగినా దాని విలువ మారలేదు. మన బ్రతుకులు కూడా ఉత్తమ వ్యక్తిత్వం, నడవడి, మూర్తిమత్వ లక్షణాలతో ఉండాలి. అప్పుడే విలువ. అందుకే నడిచేటప్పుడు నడవాలి.తినేటప్పుడు తినాలి.చదివేటప్పుడు చదవాలి.పని చేసేటప్పుడు పని



చేయాలి. ఎప్పటి పని అప్పుడే చక్కగా చేయాలి.ఎవరికి నిర్దేశించిన పని,దేనికి నిర్దేశించిన పని వారు నిర్వహిస్తే విలువలు గోచరిస్తాయి.దీనికి విరుద్ధంగా ప్రవర్తిస్తేనే తిప్పలు తప్పవు.చివరిగా విలువల గురించి తెలుసుకోవాలి. విలువలను కలిగి ఉండాలి.విలువలతో ప్రవర్తిస్తూ సమాజంలో విలువలు పెంచుకోవాలి.స్వచ్ఛమైన విలువలతో జీవిస్తే స్వర్గమే సరిహద్దు. ఈ వ్యాసానికి ఎంతోకొంత విలువిస్తారని భావిస్తూ, తదుపరి వ్యాసం విలువల గూర్చి వివరాలుతో రాసే ప్రయత్నం చేస్తా.

డాక్టర్ యం.ప్రభుదయాల్,
మాజీ సెనెట్ మెంబర్,
కాకతీయ యూనివర్సిటీ.జీవిత సభ్యులు ఐ ఏ టి ఇ,
మండల విద్యాశాఖ అధికారి, కొత్తగూడెం.

# కేంద్ర బడ్జెట్ లో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం

### తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్

కాటారం,02 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఆదివాసీలకు ఎలాంటి కేటాయింపులు పెంచకుండా, గత బడ్జెట్ లో కేటాయించిన దాని కంటే మరింత తక్కువ కేటాయింపులు చేసిందని ఈ బడ్జెట్ ఆదివాసీల అభివృద్ధిని మరిచిన బడ్జెట్ అని ఆ సంఘం ఆరోపించింది.పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపుల్లో గతంలో ఎన్నడు లేని విధంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణఆదివాసీ గిరిజన సంఘం(TAGS) జిల్లా కార్యదర్శి పోలం .రాజేందర్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఆరోపించారు. వికసిత్ భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం గిరిజనులను మరింత పేదరికంలో నెట్టే విధంగా బడ్జెట్ కేటాయింపులున్నాయని విమర్శించారు. మొత్తం 50,65,345 కోట్ల బడ్జెట్లో, దేశ గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా కేటాయింపులు చేయాల్సిన 7 శాతం ప్రకారం గిరిజన సబ్ ప్లాన్ కు 3,54,574 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు గత ఏడాది 13,000 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్లో అదనంగా కేవలం 1925 కలిపి 14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పోరేట్లు,బడా కాంట్రాక్టర్లు, ధనవంతుల ప్రయోజనాలకు లబ్ధి చేకూర్చే విధంగా రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేసిందని అన్నారు, ఉన్నత విద్యలో గిరిజన విద్యార్థులను మరింత ప్రోత్సహించాల్సిన కేంద్ర ప్రభుత్వం గతేడాది 240 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది కేవలం 2 కోట్లు మాత్రమే కేటాయించడం దేనికి సంకేతమో కేంద్రం ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు, ఫ్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు గతేడాది 440కోట్లు కాగా ఈ ఏడాది 313 కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు



గతేడాది 2432 కోట్లు కేటాయించగా ఏడాది 30 కోట్లు మాత్రమే అదనంగా పెంచి చూపించారని దేశంలో గణనీయంగా పెరుగుతున్న గిరిజన విద్యార్థుల సంఖ్యతో పోల్చుకుంటే ఇవి ఏమాత్రం సరిపోవని ఆందోళన వ్యక్తం చేశారు. అర్థంపర్థం లేని పథకాల పేర్లు పెట్టి గిరిజనులను మాయ చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ధరిత్రి ఆబాజన్ జాతీయ గ్రామ్ వికాస్ అభ్యాన్ పథకానికి గతేడాది కేటాయించిన 500 కోట్లు ఖర్చు చేయకుండానే ఈ ఏడాది ఏకంగా 2000 కోట్లకు పెంచిందని అన్నారు.

రాజ్యాంగబద్ధంగా 275(1) అధికరణ ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత గిరిజనుల అభివృద్ధికి గ్రాంట్ గా ఇవ్వాల్సిన నిధులను సైతం పెంచకపోవడం దుర్మార్గమని ఆరోపించారు. దీనికి గత సంవత్సరం 1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయించలేదని వాపోయారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా ఎన్నికల ముందు హడావిడిగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో గిరిజన యూనివర్సిటీని నిర్మించి ప్రారంభిస్తామని ప్రకటించారు. కానీ ఈ బడ్జెట్లో ఆంధ్ర తెలంగాణ యూనివర్సిటీలకు కలిపి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా గిరిజనులను మోసం చేసిందని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు హక్కుగా కేటాయింపులు చేయాల్సిన గిరిజన సబ్ ప్లాన్ లో సైతం గిరిజనుల అభివృద్ధికి ఏమాత్రం సంబంధంలేని వాటిలో భారీగా కేటాయింపులు చూపడం అన్యాయమన్నారు. దేశవ్యాప్తంగా గిరిజన తెగల్లో పెరుగుతున్న నిరుద్యోగాన్ని రూపుమాపే విధంగా చిన్న పరిశ్రమలు, స్కిల్ డెవలప్మెంట్, ఉపాధి వంటి రంగాల్లో నిధులను అధికంగా కేటాయించకపోవడం అన్యాయం అని మండి పడ్డారు. గిరిజనుల్లో పేదరికం,అనారోగ్యం రోజు రోజుకు పెరుగుతోందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసిన తరుణంలో కూడా ఉపాధి హామీ పథకం, ఆరోగ్యం వంటి కీలక రంగాల నిధుల్లో కోత పెట్టడం కేంద్ర బిజెపి ప్రభుత్వం యొక్క బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని తీవ్రంగా ఆరోపించారు..

## బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



చెన్నరావుపేట ,02 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):చెన్నారావుపేట, పాత ముగ్దుంపురం గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు గట్ల నర్సయ్య , నాంపల్లి కృష్ణవేణి గార్ల కుటుంబాలను పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి

ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు, పిఎసిఎస్ చైర్మన్ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, పి ఎస్ ఎస్ డైరెక్టర్ గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు...

## వరంగల్ జిల్లాలో సివిల్ సప్లై అధికారుల తనిఖీలు

### హైదరాబాద్ నుంచి వరంగల్ జిల్లాకు చేరుకున్న స్పెషల్ టీమ్.



చెన్నరావుపేట,02 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):నర్సంపేట సబ్ డివిజన్ పరిధిలో సివిల్ సప్లై గోదాంలల్లో విస్తృత తనిఖీలు.

కొందరు మిల్లర్లు సివిల్ సప్లైకి అప్పగించిన బియ్యంలో 25 శాతం మించి నూకలు ఉన్నట్లు అనుమానాలు.

మరికొందరు రబీ సీజన్ కు సంబందించిన బియ్యంలో పి.డి.ఎస్ బియ్యం కలిపినట్లు ప్రచారం.

తనిఖీ చేసేందుకు వచ్చిన స్పెషల్ టీమ్ అధికారులను మ్యానేజ్ చేసేందుకు మిల్లర్లు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు పబ్లిక్ టాక్.నర్సంపేట సబ్ డివిజన్ పరిధిలో యదేచ్ఛగా పి.డి.ఎస్ దందా సాగుతున్నట్లు జోరుగా ప్రచారం.బియ్యంలో నూకలు 25 శాతం మించి అప్పగించిన, పి.డి.ఎస్ బియ్యాన్ని కలిపి సివిల్ సప్లైకి అప్పగించిన మిల్లర్లను గుర్తించి సదరు మిల్లులను సీజ్ చేయాలని కోరుతున్న పౌర సమాజం.


## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బొగ్గు టిప్పర్ -వ్యక్తి మృతి



పినపాక, 02 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ఆదివారం సాయంత్రం మణుగూరులో చోటు చేసుకుంది. మణుగూరు 100 పడకల ఆసుపత్రి బ్రిడ్జి వద్ద బైక్ పై వెళుతున్న వ్యక్తిని బొగ్గు టిప్పర్ ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు లారీని పోలీస్ స్టేషన్ కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భయపెడుతున్న గులియన్ బారే సిండ్రోమ్ లక్షణాలేంటి? ఎవరికి ముప్పు ఎక్కువ

హెల్త్ న్యూస్ ,02 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): దేశంలో మరో మహమ్మారి విజృంభిస్తుంది. అదే గులియన్ బారే సిండ్రోమ్ . మహారాష్ట్రలో చాప కింద నీరులా వ్యాపిస్తున్న ఈ వ్యాధి తెలంగాణలో కూడా కలకలం రేపింది. సిద్ధిపేట జిల్లాకు చెందిన ఓ మహిళలో ఈ వ్యాధి



లక్షణాలు బయటపడ్డాయి. ప్రస్తుతం ఆమె కిమ్స్ ఆసుపత్రి, హైదరాబాద్‌లో చికిత్స పొందుతుంది. మరోవైపు మహారాష్ట్రలోని పుణెలో ఈ కేసుల సంఖ్య వంద దాటింది. దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. అయితే, గులియన్ బారే సిండ్రోమ్ అంటే ఏంటి? లక్షణాలు, కారణాలతో పాటు పూర్తి వివరాలు గురించి ఇక్కడ తెలుసుకుందాం.

### గులియన్ బారే సిండ్రోమ్ అంటే ఏంటి?

గులియన్ బారే సిండ్రోమ్ అనేది ఒక రకమైన ఆటో ఇమ్యూన్ న్యూరోలాజికల్ డిజార్డర్. రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నవారికి గులియన్ బారే సిండ్రోమ్ ముప్పు ఎక్కువగా ఉంటుందని డాక్టర్ తెలిపారు. అయితే, ఇది నరాలపై ఎక్కువగా దాడి చేస్తుంది. దీంతో రోగులు లేవడానికి, కూర్చోవడానికి, నడవడానికి ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా ఊపిరి పీల్చుకోవడం కష్టంగా మారుతుంది. ఈ వ్యాధితో బాధపడుతున్న వారు పక్షవాతానికి గురవుతున్నారు. వాస్తవానికి, మన నాడీ వ్యవస్థ రెండు భాగాలుగా ఉంటుంది. మొదటి భాగాన్ని కేంద్ర నాడీ వ్యవస్థ అని పిలుస్తారు. ఇందులో వెన్నుపాము, మెదడు భాగం ఉంటాయి. రెండవ భాగం మొత్తం శరీరం యొక్క నరాలను కలిగి ఉన్న పరిధీ వ్యవస్థ. గులియన్ బారే సిండ్రోమ్ నాడీ వ్యవస్థలోని మరొక భాగాన్ని అంటే పరి నాడీ వ్యవస్థపై దాడి చేస్తుంది.

### లక్షణాలు

సాధారణంగా, ఈ వ్యాధితో బాధపడుతున్న వారు చేతులు, కాళ్ళలో జలదరింపు, బలహీనత అనుభూతి చెందుతున్నారు. ఈ లక్షణాలు వేగంగా వ్యాపించి పక్షవాతంగా మారవచ్చు. రోగి నడకలో బలహీనత, మెట్లు ఎక్కడం కష్టంగా మారడం, మాట్లాడటంలో తడబాటు, నమలడం లేదా మింగడంలో ఇబ్బంది వంటి సమస్యలను కూడా అనుభవించవచ్చు. కళ్లను కదల్చడంలో ఇబ్బంది, తీవ్రమైన శరీర నొప్పులు, మూత్ర, మల విసర్జనలో సమస్యలు, అలాగే శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి వ్యాధి లక్షణాలు. అంతేకాకుండా రక్తపోటు వేగంగా పడిపోతుంది. దీని కారణంగా సెప్టిక్ దాడి వంటి పరిస్థితి కూడా తలెత్తుతుంది. దీంతో పరిస్థితి చేయి దాటి మరణం కూడా సంభవించవచ్చు.

### వ్యాధికి కారణాలు

ఇప్పటికే వైరల్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న రోగులు గులియన్ బారే సిండ్రోమ్‌కి సులభంగా బాధితులుగా మారవచ్చు. దగ్గు, జలుబు, జ్వరం, అతిసారం, ఏదైనా టీకా లేదా శస్త్రచికిత్స కారణంగా ఈ సిండ్రోమ్ శరీరంలోకి ప్రవేశించవచ్చు. అయితే మిగిలిన ఆహారం, బయట ఫుడ్స్, మురికి నీటి వల్ల ఈ సిండ్రోమ్ వస్తుంది మహారాష్ట్ర వైద్యాధికారులు ఓ నివేదికలో తెలిపారు. అందుకే వీటిగా దూరంగా ఉండాలని సూచించారు. పూణేలో కూడా బావిలోని నీరు తాగడం వల్ల ఈ వ్యాధి వ్యాప్తికి కారణమని నమ్ముతున్నారు. అయినప్పటికీ ఇది ఇంకా ధృవీకరించబడలేదు.

### వ్యాధిని ఎలా నివారించాలి?

సిండ్రోమ్ బారిన పడకుండా ఉండటానికి, వైరల్ ఇన్ఫెక్షన్ నుంచి రక్షించుకోవడం చాలా ముఖ్యం. జ్వరం లేదా దగ్గుతో బాధపడుతుంటే శరీరంలో రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. ఇది సిండ్రోమ్‌ని ప్రేరేపించడంలో సాయపడుతుంది. ఈ వ్యాధిని నివారించడం కోసం కాచిన నీటిని తాగాలి. అంటే పరిశుభ్రమైన నీటిని మాత్రమే తాగాలి. నిల్వ చేసిన పాల ఉత్పత్తుల వల్ల ఈ సిండ్రోమ్ వేగంగా వ్యాపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే నిల్వ చేసిన పాల ఉత్పత్తులకి దూరంగా ఉండాలి. పాలు ఉత్పత్తులు తాజాగా ఉన్నప్పుడే తీసుకోవాలి. అయినప్పటికీ కండరాలలో నొప్పి లేదా అకస్మాత్తుగా బలహీనత అనిపించినట్లయితే వెంటనే వైద్యుణ్ని సంప్రదించాలి.

### ఈ వ్యాధి ఎంత తీవ్రమైంది?

గులియన్ బారే సిండ్రోమ్ చాలా మంది రోగులు చికిత్స తర్వాత కోలుకుంటున్నారు. అయితే, తక్కువ రోగనిరోధక శక్తి ఉన్నవారికి ప్రమాదం ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధికి ప్లాస్మా ఫెరిసిస్ ద్వారా చికిత్స చేయవచ్చు. రోగి వారం నుంచి 10 రోజుల లోపు ఆరోగ్యంగా మారవచ్చు. సకాలంలో చికిత్స చేస్తే 70-80 శాతం మంది రోగులు నయమవుతారు. కానీ కొన్ని తీవ్రమైన సందర్భాల్లో మాత్రమే, వారిని వెంటిలేటర్‌పై ఉంచుతున్నారు. వ్యాధితో బాధపడుతున్న 5 శాతం మంది మాత్రమే ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు.

# చికెన్, మటన్ లివర్ ఇష్టంగా తింటున్నారా?

హెల్త్ న్యూస్ ,02 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): ఈ రోజుల్లో చాలా మంది నాన్ వెజ్ ఇష్టంగా తింటున్నారు. కొంతమందికి ముక్క లేనిదే ముద్ద దిగదు. ఇక, సండే వచ్చిందంటే చాలు నాన్‌వెజ్‌ను లాగించాల్సిందే. అయితే, రోజులు మారాయి. ఒకప్పుడు ఆదివారం మాత్రమే నాన్‌వెజ్ తినేవారు. ఇప్పుడు వారాలతో సంబంధం లేకుండా చికెన్, మటన్, ఫిష్, రొయ్యలు ఇలా నాన్‌వెజ్ ఐటమ్స్‌ను పట్టు పడుతున్నారు. ఇక, చాలా మంది చికెన్, మటన్ లివర్ కూడా ఎక్కువగా తింటున్నారు. లివర్ ఫ్రై, లివర్ కర్రీ ఇలా ఏ ఐటమ్ అయినా సరే తగ్గేదే లే అంటున్నారు. అయితే, చికెన్, మటన్ లివర్ తినడం ఆరోగ్యానికి మంచిదేనా? ఆరోగ్యానికి మేలు జరుగుతుందా? నష్టమా అన్న విషయాల్ని ఇక్కడ తెలుసుకుందాం.

### చికెన్ లివర్

చికెన్ లివర్‌లో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. ఇది కండరాల నిర్మాణంలో ఎంతగానో తోడ్పడుతుంది. చికెన్ లివర్‌లో పోషకాలు ఉంటాయి. సెలీనియం, ఐరన్, విటమిన్ బి12, ఫోలెట్, విటమిన్ ఏ ఉంటాయి. చికెన్ లివర్‌లో ఉండే సెలినియం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆస్తమా, ఇన్ఫెక్షన్లు, శరీరంలో మంట, కీళ్ల నొప్పులు, శ్వాసకోశ సమస్యలను తగ్గించడంలో సెలీనియం ప్రభావవంతంగా ఉంటుంది. మెదడు చురుగ్గా పనిచేసేందుకు విటమిన్ బి12 దోహదపడుతుంది.

### చికెన్ లివర్‌తో ఇతర ప్రయోజనాలు

చికెన్ లివర్ రక్తంలో షుగర్ లెవల్స్ అదుపులో ఉంచుతాయి. దీంతో, డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంటుంది. అంతేకాకుండా బ్రెయిన్ డెవలప్‌మెంట్, కంటి చూపు పెరిగేందుకు సాయపడుతుంది. చికెన్ లివర్‌లో ఉండే ఫోలెట్ లైంగిక శక్తిని పెంపొందిస్తుంది. చికెన్ లివర్‌ను



ఉడికించి తింటే కేలరీలు తక్కువ. దీంతో, బరువు పెరిగేందుకు అవకాశం ఉండదు. ఇందులో ఉండే అడ్రినలిన్ హార్మోన్ ఎముక, కండరాల నిర్మాణాన్ని బలపరుస్తుంది. ఇందులో ఉండే విటమిన్ ఎ కంటి చూపుకు దోహదపడుతుంది.

### మటన్ లివర్ ప్రయోజనాలు

మటన్ లివర్‌ని కూడా చాలా మంది ఇష్టంగా తింటారు. మటన్ లివర్ ఫ్రై, మటన్ లివర్ గ్రేవీ కర్రీ, మటన్ లివర్ రోస్ట్ వంటి వంటకాలు చేసుకుని తింటారు. మటన్ లివర్‌లో విటమిన్లు, పొటాషియం, ఇనుము, రాగి, జింక్ వంటివి ఉన్నాయి. ఇందులో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారించి శరీర భాగాలకు ఆక్సిజన్ సరఫరా చేయడానికి ఉపయోగపడుతుంది. ఇందులో విటమిన్లు ఎ,డి,బీ అధికంగా ఉంటాయి. మటన్ లివర్‌లో ఉండే విటమిన్ ఎ కళ్లు, చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఖనిజాలు ఎంజైమ్‌లు పనితీరు మెరుగుపరిచి రసాయన ప్రక్రియలను సమతుల్యం చేస్తాయి. మటన్ లివర్‌లో ఉండే విటమిన్ బి12 రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. అంతేకాకుండా నరాల సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

### చికెన్, మటన్ లివర్ ఎవరు తినకూడదు?


ఈ రెండు ఆరోగ్యానికి మంచివే. అయితే, ఈ రెండింటిలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. కొలెస్ట్రాల్ సమస్యలు, ఫ్యాటీ లివర్‌తో బాధపడేవారు వీటికి దూరంగా ఉండాలి. వీటిని తినడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగి గుండె వ్యాధుల ప్రమాదం పెరిగే అవకాశం ఉంది. అందుకే ఇలాంటి వారు దూరంగా ఉండాలి. అంతేకాకుండా కిడ్నీ వ్యాధులతో బాధపడేవారు వైద్యుల్ని సంప్రదించి తినాలి. ఇప్పటికే జీర్ణ సమస్యలతో బాధపడేవారు కూడా వీటిని మితంగా తినాలి. ఎక్కువగా తింటే గ్యాస్, కడుపు ఉబ్బరం, నొప్పి, విరేచనాలు వంటి సమస్యలతో బాధపడాల్సి వస్తుంది. గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు కూడా డాక్టర్ సలహా మేరకు మాత్రమే వీటిని ఆహారంలో భాగం చేసుకోవాలి.

### ఎలా తినాలి?

సాధారణంగా చాలా మంది వీటిని ఫ్రై లేదా రోస్ట్ చేసుకుని తింటున్నారు. అయితే, ఇలా తినడం వల్ల వీటిలోని పోషకాలన్నీ నశిస్తున్నాయి. అందుకే వీటిని బాగా ఉడికించి ఇతర కూరగాయలతో కలిపి కూరలా చేసుకుని తినాలి. అంతేకాకుండా వీటిని ఎక్కువ మోతాదులో తినకూడదు. వారానికి ఒకటి లేదా రెండు సార్లు తినడం మంచిది. ఇక, చికెన్ లివర్ కన్నా మటన్ లివర్‌లో మేలు చేసే గుణాలు ఎక్కువ. అయితే, ఏదైనా సరే మితంగా తింటేనే శరీరానికి మంచిది. ఎక్కువగా తింటే ఆరోగ్య సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు.

KR TV క్రాంతి
సోమవారం 03 ఫిబ్రవరి 2025
క్రీడలు
epaper.krtvnews.com

# అదరగొట్టిన అభిషేక్ శర్మ



## • ఐదో టీ20లో 150 పరుగుల తేడాతో ఇంగ్లాండ్ చిత్తు

స్పోర్ట్స్ న్యూస్,02 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):ఇంగ్లాండ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత జట్టు 4-1తో సొంతం చేసుకుంది. ఈ సిరీస్‌లో మూడో మ్యాచ్ మినహా మిగతా అన్ని మ్యాచ్‌లలోనూ భారత్ జయకేతనం ఎగరవేసింది. ముంబైలోని వాంఖడేలో జరిగిన చివరిదైన ఐదో టీ20లో అభిషేక్ శర్మ సెంచరీ చేయడంతో భారత్.. 247/9 స్కోరు చేసింది. అనంతరం ఇంగ్లాండ్‌ను 97 పరుగులకే కుప్పకూల్చి.. 150 రన్స్ తేడాతో ఘన విజయం సాధించింది.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్ అభిషేక్ శర్మ, వన్ డౌన్ బ్యాటర్ తిలక్ వర్మలు రికార్డు స్థాయిలో 115 రన్స్ జోడించారు. ముఖ్యంగా అభిషేక్ శర్మ చెలరేగిపోయాడు. 13 సిక్సల సాయంతో ఈ ఇన్నింగ్స్‌లో మొత్తంగా 54 బంతుల్లో 135 రన్స్ చేశాడు. 17 బంతుల్లో హాఫ్ సెంచరీ మార్కును చేరుకున్న ఈ ప్లేయర్.. మరో 20 బంతుల్లో మూడంకెల స్కోరు అందుకున్నాడు. శివమ్ దూబె (30), తిలక్ వర్మ (24) ఫర్వాలేదనిపించడంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 247/9 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ బౌలర్లలో బ్రైడన్ కేర్స్ అత్యధికంగా 3 వికెట్లు తీశాడు. మార్క్ వుడ్ 2 వికెట్లు, జోఫ్రా ఆర్చర్, జేమీ ఓవర్టన్, ఆదిల్ రషీద్‌లు తలా ఓ వికెట్ చొప్పున తీశారు. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్.. సగం ఓవర్లలోనే కుప్పకూలింది. భారత బౌలర్ల ధాటికి 10.3 ఓవర్లలో 97 పరుగులకే కుప్పకూలింది. ఫిలిప్ సాల్ట్ (23 బంతుల్లో 55 రన్స్) కాసేపు క్రీజులో నిలబడ్డాడు. ఇంగ్లాండ్ బ్యాటర్లలో సాల్ట్‌తో పాటు.. బెథెల్ (10) మాత్రమే రెండంకెల స్కోరు చేశాడు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పెవిలియన్ చేరిపోయారు. దీంతో టీమిండియా 150 రన్స్ తేడాతో ఘన విజయం సాధించింది.




భారత బౌలర్లలో మహమ్మద్ షమీ మూడు వికెట్లతో సత్తాచాటాడు. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ తర్వాత ఈ సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చిన షమీ.. ఈ మ్యాచ్ ద్వారా వికెట్ల వేట ప్రారంభించాడు. వరుణ్ చక్రవర్తి 2, శివమ్ దూబె 2, అభిషేక్ శర్మ 2, రవి బిష్ణోయ్ 1 వికెట్ తీశారు.

ఇక ఈ మ్యాచ్ ఫలితంతో భారత్ 4-1తో సిరీస్ కైవసం చేసుకుంది. రెండు జట్ల మధ్య వన్డే సిరీస్ ఫిబ్రవరి 6 నుంచి ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రాలు ఆడనున్నారు.

# అండర్-19 టీ20 వరల్డ్ కప్ గెలిచిన భారత్

## త్రిష ఆల్‌రౌండర్ షో.. .. ఫైనల్లో సఫారీలు చిత్తు

స్పోర్ట్స్ న్యూస్,02 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): అండర్ 19 టీ20 ప్రపంచకప్ 2025 విజేతగా భారత్ నిలిచింది. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన టీమిండియా.. ఓటమి అనేది లేకుండా టైటిల్‌ను నిలబెట్టుకుంది. వరుసగా ఏడో మ్యాచ్‌లో గెలిచి ఈ ఫీట్ సాధించింది. మలేషియాలోని కౌలాలంపూర్ వేదికగా జరిగిన ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను 9 వికెట్ల తేడాతో ఓడించింది. ఆ జట్టు నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని భారత్.. 11.2 ఓవర్లలోనే ఛేదించింది. ఫైనల్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా.. భారత బౌలర్ల దెబ్బకు స్వల్ప స్కోరుకే పరిమితమైంది. తెలుగమ్మాయి గొంగడి త్రిష మూడు వికెట్లు పడగొట్టింది. పరునిక సిసోడియా 2, ఆయుషి శుక్లా 2, వైష్ణవి శర్మ 2, శబ్నమ్ షకీల్ 1 వికెట్ పడగొట్టింది. దీంతో దక్షిణాఫ్రికా సరిగ్గా 20 ఓవర్లలో 82 పరుగులకు ఆలౌట్ అయింది.




అనంతరం స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్.. 11.2 ఓవర్లలోనే విజయం సాధించింది. బౌలింగ్‌లో సత్తాచాటిన తెలుగమ్మాయి త్రిష బ్యాటింగ్‌లోనూ అదరగొట్టింది. 33 బంతుల్లో 44 రన్స్ చేసి.. నాటౌట్‌గా నిలిచింది. సానిక చల్కే 22 బంతుల్లో 26 రన్స్‌తో అజేయంగా నిలిచింది డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగిన భారత్.. వరుసగా ఏడు మ్యాచ్‌లలో గెలిచింది. తొలి మ్యాచ్‌లో వెస్టిండీస్‌ను ఓడించింది. ఆ తర్వాత మలేషియా, శ్రీలంక జట్లను ఓడించి సూపర్ సిక్స్‌కు చేరింది. సూపర్ సిక్స్ స్టేజ్‌లో బంగ్లాదేశ్, స్కాట్లాండ్ జట్లను ఓడించింది. సెమీ ఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను చిత్తు చేసింది. ఇక తుది పోరులో దక్షిణాఫ్రికాను ఓడించింది.




బౌలింగ్‌లో మూడు వికెట్లు తీయడంతోపాటు.. బ్యాటింగ్‌లో 44 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన భద్రాచలం అమ్మాయి గొంగడి త్రిష ఫైనల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచింది. ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగానూ తెలుగమ్మాయే నిలిచింది. స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ త్రిష అజేయ శతకం బాదడంతోపాటు 6 పరుగులకే 3 వికెట్లు తీసి సత్తా చాటిన సంగతి తెలిసిందే.

## అసలు మనం ఎక్కడున్నాం?

## అప్పుడే సమాజం అండ లభిస్తుంది

**సమంత**



మూవీ న్యూస్,02 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): గత నెల 15న కేరళలో తోటి విద్యార్థుల వేధింపులు తట్టుకోలేక ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఈ వ్యవహారంపై సినీ సెలబ్రిటీలు కూడా స్పందిస్తున్నారు. తాజాగా సమంత ఈ విషాదంపై తన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. 'తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి బయటకు వెల్లడిస్తే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందోననే భయంతో చాలామంది మౌనంగానే బాధపడుతున్నారు. నిజానికి మనం అక్కడే విఫలం అవుతున్నాం. బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే, వాటి గురించి బయటకు వెల్లడించాలి. అప్పుడే సమాజం అండ లభిస్తుంది. అప్పుడే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడేవారిని మనం ఎదుర్కోగలం. అసలు మనం ఎక్కడున్నాం!?. సమాజం మానసికంగా ఎంతో ఎదుగుతున్నా కూడా కొందరు మాత్రం మనసుల్లో ద్వేషమనే విషాన్ని నింపుకొని బతుకుతున్నారు. అలాంటి వ్యక్తుల కారణంగా ఓ బాలుడు తన జీవితాన్ని అంతం చేసుకున్నాడు.

సాటి మనిషిని హేళనగా చూడటం.. ర్యాగింగ్‌లకు తెగబడటం ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన చెబుతున్నది. మన దగ్గర కఠినమైన చట్టాలున్నాయి. వాటిని మరింత కఠినతరం చేయాలి. ఘటనపై క్షుణ్ణంగా పరిశీలించి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజానికి నేను చెప్పేదొక్కటే.. దయచేసి ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి.. ప్లీజ్..' అంటూ ఉద్వేగంగా స్పందించారు సమంత.

## అంకుల్ అని పిలవొద్దన్నారు



మూవీ న్యూస్,02 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):చిరకాల మిత్రుడు ఆంటోనిని పెళ్లాడి, వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టింది అందాలభామ కీర్తిసురేశ్. ఓ వైపు భార్యగా బాధ్యతలను నిర్వహిస్తూనే, మరోవైపు సినిమాల్లోనూ బిజీగా ఉన్నది. ఇటీవలే 'బేబీజాన్'తో బాలీవుడ్ ప్రేక్షకుల్ని కూడా పలకరించింది. ఇదిలావుంటే.. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో కెరీర్ తొలినాళ్ల జ్ఞాపకాలను నెమరువేసుకున్నది కీర్తి సురేష్. ఆమె మలయాళంలో బాలనటిగా కెరీర్ మొదలుపెట్టిన విషయం తెలిసిందే. మలయాళ అగ్రనటుడు దిలీప్ హీరోగా నటించిన 'కుబేరన్'(2002) సినిమాలో కూడా ఆమె బాలనటిగా నటించింది. ఆ రోజుల్ని కీర్తి గుర్తు చేసుకుంటూ.. 'కథ రీత్యా ఆ సినిమాలో దిలీప్ ముగ్గురు పిల్లల్ని దత్తత తీసుకుంటారు. వారిలో నేను ఒకదాన్ని. షూటింగ్ టైమ్‌లో దిలీప్‌సార్‌ని 'అంకుల్' అని పిలిచేదాన్ని. ఆ తర్వాత కొన్నేళ్లకు హీరోయిన్ అయ్యాను. 'రింగ్ మాస్టర్'(2014)లో దిలీప్‌సార్‌కు జోడీగా నటించే ఛాన్స్ వచ్చింది. హీరోయిన్‌గా అది నా రెండో సినిమా. 'రింగ్ మాస్టర్'లో నాది ఆయన గాళ్‌ఫ్రెండ్ క్యారెక్టర్ అని తెలియగానే, దిలీప్ నన్ను పిలిచి, 'చిన్నప్పుడు అంకుల్ అని పిలిచేదానివి. ఇప్పుడు మాత్రం అలా పిలవకు. కావాలంటే 'చేట్ట'(అన్నయ్య) అని పిలువు.' అని అన్నారు. నేను వెంటనే 'సరే చేట్టా..' అనేశాను. 'రింగ్ మాస్టర్' హీరోయిన్‌గా నా తొలి హిట్.' అని గుర్తు చేసుకున్నది కీర్తి సురేష్.

## ఈ సారి పవన్ సాదినేనితో దుల్కర్ సల్మాన్





మూవీ న్యూస్ ,02 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): గతేడాది లక్కీ భాస్కర్ సినిమాతో సూపర్ హిట్టందుకున్నాడు మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టిన ఈ స్టార్ యాక్టర్ మరో తెలుగు దర్శకుడు పవన్ సాదినేని దర్శకత్వంలో ఆకాశంలో ఒక తార సినిమా చేస్తున్నాడని తెలిసిందే. దుల్కర్ బర్త్ డే స్పెషల్‌గా గతంలోవిడుదల చేసిన టైటిల్, ఫస్ట్ లుక్‌కు మంచి స్పందన వస్తోంది.

దుల్కర్ సల్మాన్ కొత్త సినిమా ప్రయాణం మొదలైంది. ఆకాశంలో ఒక తార పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో ఇవాళ ఘనంగా జరిగింది. దుల్కర్ సల్మాన్, పవన్ సాదినేని, అశ్వినీదత్, అల్లు అరవింద్‌తోపాటు పలువురు ప్రముఖులు ఈవెంట్‌కు హాజరయ్యారు. త్వరలోనే ప్రిన్సిపల్ ఫొటోగ్రఫీ మొదలు కానుంది.

ఈ చిత్రంలో కోలీవుడ్ భామ సాత్విక వీరవల్లి హీరోయిన్‌గా డెబ్యూ ఇస్తోంది. సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మిస్తున్న ఈ మూవీ 2025లో విడుదల కానుండగా.. విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానున్నట్టు సమాచారం. లైట్ బాక్స్, స్వప్నా సినిమాస్, వైజయంతీ మూవీస్, గీతా ఆర్ట్స్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

## అప్పుడే కొత్త మూవీ.. కిరణ్ అబ్బవరం ఈ సారి ఎవరితో సినిమా చేస్తున్నాడో తెలుసా..?



మూవీ న్యూస్ ,02 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):టాలీవుడ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం గతేడాది క సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. కాగా ఈ టాలెంటెడ్ యాక్టర్ ప్రస్తుతం దిల్‌రుబా సినిమాలో నటిస్తుండగా.. ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ రిలీజ్ కాకముందే కొత్త సినిమా ప్రకటించేశాడు కిరణ్ అబ్బవరం మజాకా సినిమాకు తెరకెక్కిస్తున్న హాస్య మూవీస్ బ్యానర్‌లో కొత్త సినిమా ప్రకటించాడు. ఈ సినిమా కిరణ్ అబ్బవరానికి 11వది కాగా.. హాస్య మూవీస్‌కు ఏడో సినిమా. అంతేకాదు ఈ మూవీ పూజా కార్యక్రమం రేపు ఉదయం 8:15 గంటలకు రామానాయుడు స్టూడియోలో నిర్వహించనున్నట్టు ప్రకటించారు. దర్శకుడు, టైటిల్‌తోపాటు నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై రేపు క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com